

హైదరాబాద్ వార్త

గ్యాస్ సిలిండర్లతో జాగ్రత్త..

ప్రస్తుతం ఏఇంట్లో చూసినా లిక్విట్ పెట్రోలియం గ్యాస్ (ఎల్‌పిజి)తో వంట చేయడమే కనిపిస్తుంది. ఒకప్పుడు పట్టణాలకే పరిమితమైన వంట గ్యాస్ నేడు గ్రామాల్లోనూ విస్తరించింది. ఎంతో ప్రాముఖ్యమున్న వంటగ్యాస్ వినియోగంలో చాలా జాగ్రత్తలు తీసుకోవాల్సి ఉంటుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. నిర్లక్ష్యం వహిస్తే ప్రమాదాలు చోటు చేసుకునే అవకాశం ఉందని సూచిస్తున్నారు. ఎందుకంటే ప్రమాదవశాత్తు పేలితే ప్రాణ, ఆస్తి నష్టాలు తీవ్రంగా ఉంటాయి. ఇలాంటి తరుణంలో వంట గ్యాస్‌వాడకంపై వినియోగదారులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రత్యేక కథనం...

-అజాగ్రత్తగా ఉంటే మూల్యం చెల్లిచక తప్పదు
-నిత్యం స్టౌవ్, సిలిండర్ల పరిశీలన తప్పనిసరి
-కాలం చెల్లిన వాటిని గుర్తించి తీసేయడం మేలు

హైదరాబాద్,మే 25,ప్రభాతవార్త: గ్యాస్ సిలిండర్ పేలుడు ..సిలిండర్ లీకై అగ్నిప్రమాదం వంటి ఘటనలు నిత్యంఎక్కడో ఒకచోట జరుగుతూ ఉన్నాయి. ఏదో మూల ..ఏదో ప్రాంతంలో గ్యాస్ ప్రమాదాల వార్తలు వింటూ ఉన్నాం. కేవలం అవగాహన లోపం ..నిర్లక్ష్యమే ప్రమాదాలకు కారణంగా తెలుస్తుంది. ఏమాత్రం అజాగ్రత్తగా ఉన్నా గ్యాస్ సిలిండర్‌తో ప్రమాదం కొని తెచ్చుకున్నట్లే ..చిన్నచిన్న జాగ్రత్తలు ,గ్యాస్ వినియోగంలో అప్రమత్తంగా వ్యవహరించడం వంటి వాటితో పెద్దప్రమాదాలను నివారించవచ్చు.

వంటగదిలో పాటించాల్సిన జాగ్రత్తలు ..

వంటగదిలో తగినంతంత గాలి ,వెలుతురు వచ్చేలా కిటికీలు ఏర్పాటు చేయాలి. గ్యాస్ స్టౌవ్‌కు ఎదురుగా మాత్రం కిటికీ ఉండరాదు. వంటగదిలో సిలిండర్ మాత్రమే ఉండాలి. కిరోసిన్ ,ఇతర మండే స్వభావం గల పదార్థాలు ఉంచకూడదు. అత్యవసర పరిస్థితుల్లో సిలిండర్‌ను తొలగించేందుకు వీలైనంత స్థలముండాలి. స్టౌవ్ పైభాగంలో అలమారాలు ఉండరాదు . మీగ్యాస్ సిలిండర్‌ను ఇతరులకు ఇవ్వడం శ్రేయస్కరం కాదు. గ్యాస్ స్టౌక్ సంబంధించిన మరమ్మతులను డీలర్ వద్దగానీ, అనుభవం కలిగిన మెకానిక్ వద్దగానీ చేయించాలి. అంతే కానీ వ్యక్తిగత ప్రయోగాలు చేయరాదు. వంట చేసేసమయంలో పిల్లలను దగ్గరకు రానీయకూడదు. స్టౌవాడకంలో ఉన్నప్పుడు మనం వంటగదిలోనే ఉండాలి.

గ్యాస్ వాసన వస్తుంటే ..

గ్యాస్ వాసన వస్తున్నట్లు అనిపిస్తే తక్షణమే రెగ్యులేటర్, తర్వాత స్టౌవ్ ఆఫ్ చేయాలి. విద్యుత్ బోర్డులో స్విచ్‌లు వేయడం ,తాకడం వంటివి చేయరాదు. అన్నికిటీలు, తలుపులు తెరిచి ఉంచాలి. రెగ్యులేటర్‌ను వేరుచేసి సిలిండర్‌పై సేఫ్టీ కప్ పెట్టి సురక్షిత ప్రదేశంలో ఉంచాలి. గ్యాస్‌లీకవుతున్నట్లు భావిస్తే ప్రమాదాల నివారణకు దగ్గరలోని అగ్నిమాపక కేంద్రాలకు ,డీలర్లకు ఫోన్ చేయాలి.

వినియోగంలో ఇవి తప్పనిసరి ..

గ్యాస్ సిలిండర్ నాబ్‌కి కంపెనీ సీల్ వేసి పంపుతుంది. అలాగే సీల్ వేసిన గ్యాస్‌నే తీసుకోవాలి. సీల్ లేకుండా ఊడిపోయినట్లు ఉంటే తిరస్కరించాలి. సిలిండర్‌ను ఎప్పుడూ నిలువుగానే ఉంచాలి. పడుకోబెట్టడం..పక్కకు వంచి ఉంచడం చేయరాదు. గ్యాస్ సిలిండర్ క్రమం తప్పకుండా పరిశీలిస్తు ఉండాలి. వంట పూర్తయ్యాక వెంటనే రెగ్యులేటర్ వద్ద ఆఫ్‌చేయాలి. సిలిండర్ వినియోగించని సందర్భాల్లో ప్లాస్టిక్ మూతపెట్టేయాలి. ఖాళీదైనా ఇలాగే చేయాలి. రబ్బరు ట్యూబ్‌కు ఏవిధమైన కవర్‌ని తొడగరాదు. సిలిండర్‌ను గాలి, వెలుతురు ఉండే ప్రదేశంలోనే ఉంచాలి. గ్యాస్‌పరికరాలను ప్రతిరెండేళ్లకు ఒకసారి పరీక్షిస్తూ ఉండాలి. నాణ్యమైన స్టౌలు వాడాలి. సిలిండర్‌కు రెగ్యులేటర్ బిగించే చోట ఒక రబ్బర్ వాచర్ ఉంటుంది. వాచర్ సరిగ్గా లేకపోతే రెగ్యులేటర్ బిగించిన తర్వాత గ్యాస్ లీకవుతుంది. కాబట్టి డెలివరీ బాయ్స్ సిలిండర్ ఇచ్చినప్పుడు దానిపై ఉన్న సీల్‌ను అతనిముందే తొలగించండి. వాచర్ సరిగ్గా ఉందో లేదో చెక్ చేయాలని కోరండి. వారి వద్ద రెగ్యులేటర్ ఉంటుంది. దాన్ని సిలిండర్‌కు బిగించి పరిశీలిస్తారు. గ్యాస్ లీకవుతున్నట్లు గుర్తిస్తే వెంటనే రబ్బర్ వాచర్ మార్చి మరోసారి చెక్ చేస్తారు.

సిలిండర్‌పై నంబర్లను పరిశీలించాలి ..

రీ-క్వాలిబ్రేషన్ పరీక్షకు సంబంధించి ప్రతి సిలిండర్‌పైభాగాన ఉన్నసపోర్టుల్లో ఏదో ఒక దానిపై లోపల వైపున ఎబిసిడిల అక్షరాలతో ఒకకోడ్‌తో పాటు రెండునెంబర్లు సంవత్సరానికి సంబంధించినవి సూచిస్తారు. నాలుగు అక్షరాలు సిలిండర్‌కు పరీక్ష నిర్వహించాల్సిన కోడ్‌ను సూచిస్తాయి. జనవరి నుంచి మార్చి వరకు ఎ, ఏప్రిల్‌నుంచి జూన్ వరకు -బి, జూలై నుంచి సెప్టెంబర్ వరకు -సి, అక్టోబర్ నుంచి డిసెంబర్ వరకు -డికోడ్‌ను కేటాయించారు. ఉదాహారణకు సిలిండర్‌పై డి-20 అని ఉంటే డిసెంబర్ 2020లో ఆసిలిండర్ జీవిత కాలం పూర్తవుతుందని అర్థం. అవిషయంలో గృహిణీలు చాలా జాగ్రత్తగా వ్యవరహించాలి.

మూడుదశల్లో రీ-క్యాలిబ్రేషన్ పరీక్ష ..

గ్యాస్ సిలిండర్ల నాణ్యతకు సంబంధించి నిర్వహించే రీ-క్యాలిబ్రేషన్ పరీక్ష మూడు దశల్లో ఉంటుంది. ముందుగా విజువల్ ఇన్‌స్పెక్షన్ చేస్తారు. ఇందులో సిలిండర్ పనికిరాదని తేలితే దాన్ని ధ్వంస చేయాల్సి ఉంటుంది. లేకపోతే హైడ్రాకిల్ పరీక్షలకు పంపుతారు. అక్కడ సిలిండర్లలో నీటిని నింపి 5సార్లు ప్రెషర్ ద్వారా లీకేజీలను గుర్తిస్తారు. ఆతర్వాత వాళ్ల పరిస్థితి గమనించి నిమాటి ప్రెషర్ పరీక్ష చేస్తారు. సిలిండర్లలో గాలి నింపి ఒత్తిడిని పెంచుతారు. పరీక్ష ల్లో సిలిండర్ మంచిదని తేలితే దానికి ప్రజా వినియోగానికి అనుమతిస్తారు. ఈపరీక్ష ఏడాదిలో 4సార్లు నిర్వహించాలి.

ఎండ సెగ..పింఛన్ తహ తహ

-తహసీల్దార్ కార్యాలయాల్లో లబ్ధిదారుల ఇక్కట్లు
-కొత్త దరఖాస్తులు, రెన్యువల్స్ కోసం బారులు తీరిన వృద్ధులు, వికలాంగులు
-భానుడి సెగతో అల్లాడుతున్న వృద్ధాప్య, వితంతు లబ్ధిదారులు
-ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని ప్రజల డిమాండ్

చిక్కడపల్లి మే 25 ప్రభాతవార్త : హైదరాబాద్ నగరంలోని పలు ప్రాంతాల్లో గల తహసీల్దార్ కార్యాలయాలు పెన్షన్ దరఖాస్తుదారులు, రెన్యువల్ కోసం వచ్చే లబ్ధిదారులతో కిక్కిరిసిపోతున్నాయి. ప్రభుత్వ నిబంధనల ప్రకారం పెన్షన్ల పునరుద్ధరణ (రెన్యువల్) చేసుకోవాల్సి రావడం, అలాగే కొత్త పెన్షన్ల కోసం దరఖాస్తుల ప్రక్రియ కొనసాగుతుండడంతో కార్యాలయాలన్నీ జనసందోహంగా మారాయి. అయితే, నగరంలో రోజురోజుకూ పెరిగిపోతున్న ఎండ తీవ్రతను సైతం లెక్కచేయకుండా వృద్ధులు, వితంతువులు, వికలాంగులు గంటల తరబడి క్యూ లైన్లలో నిల్చోవలసి వస్తోంది. కనీస సౌకర్యాలు లేని చోట్ల లబ్ధిదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వం కొత్త పెన్షన్ల మంజూరుకు కసరత్తు చేస్తుండడం, పాత పెన్షన్ల బయోమెట్రిక్, ఐడెంటిఫికేషన్ రెన్యువల్స్ తప్పనిసరి చేయడంతో లబ్ధిదారులు పెద్ద సంఖ్యలో తహసీల్దార్ కార్యాలయాలకు తరలివస్తున్నారు. నగరంలోని ముషీరాబాద్, అంబర్‌పేట్, నాంపల్లి, ఖైరతాబాద్, కుకట్‌పల్లి, సికింద్రాబాద్, హిమాయత్‌నగర్ తదితర మండల పరిధిలోని కార్యాలయాల వద్ద తెల్లవారుజాము నుంచే లబ్ధిదారులు క్యూ కడుతున్నారు. సర్టిఫికెట్ల వెరిఫికేషన్, ఆధార్ లింకింగ్, ఈకేవైసీ తదితర సాంకేతిక ప్రక్రియల కోసం వృద్ధులు, ఒంటరి మహిళలు రోజుల తరబడి కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు చేయాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం నగరంలో ఎండలు మండిపోతున్నాయి. ఉష్ణోగ్రతలు 40 డిగ్రీలు దాటుతున్న వేళ, తహసీల్దార్ కార్యాలయాల వద్ద సరైన నీడ, తాగునీటి సదుపాయాలు లేకపోవడంతో లబ్ధిదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. క్యూ లైన్లలో నిలబడలేక కొందరు వృద్ధులు చెట్ల కింద, కాంపౌండ్ వాల్స్ పక్కన సేదతీరుతున్నారు. కళ్లెదుటే అవ్వాతాతలు ఎండకు ఎండిపోతున్నా అధికారులు ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టడం లేదని స్థానికులు మండిపడుతున్నారు.

ఆన్‌లైన్ లేదా మీసేవా కేంద్రాల ద్వారా అవకాశం కల్పించాలి: లబ్ధిదారుల డిమాండ్

పెన్షన్ రెన్యువల్ ప్రక్రియను కేవలం తహసీల్దార్ కార్యాలయాలకే పరిమితం చేయకుండా, స్థానిక మీసేవా కేంద్రాలు లేదా వార్డు సచివాలయాల ద్వారా నిర్వహించేలా ప్రత్యామ్నాయాలు చూపాలని లబ్ధిదారులు కోరుతున్నారు. నడవలేని స్థితిలో ఉన్న మమ్మల్ని ఈ ఎండల్లో ఇక్కడికి రమ్మనడం అన్యాయం. టెక్నాలజీ పెరిగిన ఈ రోజుల్లో స్థానికంగానే బయోమెట్రిక్ వేసుకునే అవకాశం కల్పిస్తే ఇంత రద్దీ, ఇబ్బందులు ఉండవు అని పలువురు వృద్ధులు అభిప్రాయపడుతున్నారు. వెంటనే ఉన్నతాధికారులు స్పందించి, తహసీల్దార్ కార్యాలయాల వద్ద టెంట్లు, తాగునీటి సౌకర్యం కల్పించడంతో పాటు.. రెన్యువల్స్ ప్రక్రియను మరింత సరళతరం చేయాలని నగర ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

కూకట్‌పల్లిలో బిఆర్ఎస్ కార్యకర్తల సమావేశం

-ప్రభుత్వ పనితీరుపై విమర్శలు గుప్పించిన కెటిఆర్, ఎమ్మెల్యే మాధవరం

సమావేశంలో మాట్లాడుతున్న కెటిఆర్

మూసాపేట, మే 25, ప్రభాతవార్త కూకట్‌పల్లి నియోజకవర్గ బీఆర్ఎస్ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం సోమవారం ఎన్‌కేఎన్ ఆర్ గార్డెన్స్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశానికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు, కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ముఖ్య అతిథులుగా హాజరై కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరుపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు.మొదటగా మాట్లాడిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు, మంత్రిగా కేటీఆర్ సహకారంతో కూకట్‌పల్లి నియోజకవర్గాన్ని వేల కోట్ల రూపాయలతో అభివృద్ధి చేశామని తెలిపారు. బాలానగర్, జేఎన్టీయూ, కైతలాపూర్ ప్రాంతాల్లో ఫ్లై ఓవర్లు, అండర్‌పాస్‌లు, వాటర్ ట్యాంకులు, ఎస్టీపీ ప్లాంట్లు, డ్రైనేజీ వ్యవస్థలు, పార్కులు బీఆర్ఎస్ ప్రభుత్వమే నిర్మించిందని పేర్కొన్నారు. అప్పట్లో ప్రతి నెలా రూ.30 కోట్ల వరకు నిధులు వచ్చేవని, ప్రస్తుతం రెండున్నరేళ్లు గడిచినా కనీస నిధులు కూడా రావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ నిర్మించిన అభివృద్ధి పనులను కాంగ్రెస్ తమవిగా ప్రచారం చేసుకోవడం సిగ్గుచేటని విమర్శించారు.అనంతరం కేటీఆర్ మాట్లాడుతూ ఎస్ఐఆర్ నమోదు, ఓట్ల తొలగింపు ప్రక్రియలో జరుగుతున్న అవకతవకలపై కార్యకర్తలకు పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. ఓటు హక్కు పరిరక్షణ కోసం అధికారులు ఇంటికి వచ్చినప్పుడు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు నాయకత్వంలో కూకట్‌పల్లి కార్యకర్తలు సైనికుల్లా పనిచేసి రాష్ట్రంలోనే అత్యధిక మెజారిటీ అందించారని ప్రశంసించారు. భవిష్యత్తులో కూడా లక్ష ఓట్ల మెజారిటీతో గెలిపించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.కష్టకాలంలో పార్టీకి అండగా నిలిచే కార్యకర్తలను బీఆర్ఎస్ ఎప్పటికీ మరవదని, ప్రజల్లో పనిచేసే వారికి రానున్న కార్పొరేటర్ ఎన్నికల్లో ప్రాధాన్యత ఇస్తామని కేటీఆర్ తెలిపారు. బీఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి వస్తే హైదరాబాద్‌కు 24 గంటల మంచినీటి సరఫరా కల్పిస్తామని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటివరకు ఒక్క ఇందిరమ్మ ఇల్లు అయినా నిర్మిం చిందా అని ప్రశ్నిస్తూ, నిర్మించినట్లు నిరూపిస్తే రాజకీయ సన్యాసం తీసుకుంటానని సవాల్ విసిరారు.

ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వివేకానంద్, ఎమ్మెల్సీలు నవీన్ కుమార్, శంభీపూర్ రాజు, గజ్జల నాగేష్, రాగిడి లక్ష్మారెడ్డి, కూకట్‌పల్లి నియోజకవర్గ కోఆర్డినేటర్ సతీష్ అరోరాతో పాటు పలువురు మాజీ కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, మహిళా నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ప్రజల దరఖాస్తులపై సత్వరమే స్పందించాలి

-అదనపు కలెక్టర్ జితేందర్ రెడ్డి

దరఖాస్తులు స్వీకరిస్తున్న అదనపు కలెక్టర్ జితేందర్‌రెడ్డి

హైదరాబాద్, మే 25,ప్రభాతవార్త: ప్రజావాణి దరఖాస్తులను శాఖల వారీగా పరిశీలించి సత్వరమే పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ జితేందర్‌రెడ్డి జిల్లా అధికారులకు సూచించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన ప్రజావాణి కార్యక్రమంలో ఇంచార్జ్ డిఆర్ఓ శ్రీధర్‌లతో కలిసి ఆయన దరఖాస్తులను స్వీకరించారు .ఈసందర్భంగా ఆయనమాట్లాడుతూ ప్రజావాణిలో ప్రజలు అందచేసిన దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని అలాగే సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు. హైదరాబాద్, సికింద్రాబాద్ డివిజన్‌లలో కూడా ప్రజావాణి కార్యక్రమం నిర్వహిస్తున్నందున అక్కడకూడా దరఖాస్తులు అందచేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రజావాణిలో మొత్తం దరఖాస్తులు 1053 అందాయని అందులోహౌసింగ్‌శాఖ కు సంబంధించి 840 అర్జీలు, పింఛన్లు 141, రెవిన్యూ శాఖ 16, అలాగే ఇతర శాఖలు 16 అందాయని తెలిపారు.ఈకార్యక్రమంలో సిపిఓ డాక్టర్ సురేందర్, జీఎం పరిశ్రమలు పవన్ కుమార్, డిఎం హెచ్ ఓ డాక్టర్ వెంకటి, సంక్షేమ అధికారులు కోటాజి, ప్రవీణ్ కుమార్, ఇలియాస్ అహ్మద్, ఏవో విజయలక్ష్మి,వివిధ శాఖల అధికారులు, సిబ్బంది,పాల్గొన్నారు.

ఓ వైపు ఎండ ..మరో వైపు వర్షం

హైదరాబాద్, మే 25,ప్రభాతవార్త: గత కొద్ది రోజులుగా ఎండ, వేడిమి, ఉక్కపోతతో సతమతమవుతున్న సిటీ ప్రజలకు కాస్తంత ఊరట లభించింది.. సోమవారం సాయంత్రం సిటీలో ఒక్కసారిగా వాతావరణం చల్లబడింది. ఉన్నట్టుంది మబ్బులు కమ్ముకున్నాయి..వెంట వెంటనే వర్షం వాతావరణం చల్లబడటంతో ఎండ, వేడిమినుంచి ఉపశమనం లభించడంతో జనం పులకరించిపోయారు. సిటీలోని పలు ప్రాంతాల్లో వర్షం కురిసింది. జూబ్లీహిల్స్, బంజారాహిల్స్‌లో భారీవర్షం కురిసింది. పంజాగుట్ట, యూసుఫ్‌గూడలో తేలికపాటి వర్షం పండింది. మరోవైపు ఉప్పల్, రామంతాపూర్, ఎల్బీనగర్, ఫీర్జాదిగూడ, వనస్థలిపురం, నాగోల్ లలో మోస్తరు వర్షం పడింది. సిటీ శివారు ప్రాంతాలైన ఘట్ కేసర్, కీసరలో కూడా భారీ వర్షం కురిసింది.

గ్యాస్ సిలిండర్ పేలి వ్యక్తికి తీవ్ర గాయాలు

కాప్రా లో యాసిలిండర్ పేలి షెటర్లతో పాటు గది ధ్వంసమైన దృశ్యం...

కుషాయిగూడ ,మే 25,ప్రభాతవార్త ప్రమాదవశాత్తు గ్యాస్ సిలిండర్ పేలి ఓ పాస్పోర్ట్ సెంటర్ షెటర్లు పేలిపోవడంతో పాటు గది ధ్వంసమై ఓ వ్యక్తికి తీవ్ర గాయాలు అయిన సంఘటన కుషాయిగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం జీహెచ్ఎంసి కాప్రా గ్రామము చెందిన ఓ షెటర్లో మహేష్ అనే వ్యక్తి గత నెల రోజులుగా ఫాస్ట్ ఫుడ్ సెంటర్ ను డిఎంకె పేరిట ఏర్పాటు చేసి నిర్వహిస్తున్నాడు. కాగా ఈనెల 24 ఆదివారం అర్ధరాత్రి వరకు ఫాస్ట్ ఫుడ్ సెంటర్ ను నిర్వహించి రాత్రి ఒంటి గంట తర్వాత షెటర్ కు తాళాలు వేసి వెళ్లిపోయాడు. సోమవారం తెల్లవారుజామున సుమారు నాలుగు నుండి ఐదు గంటల ప్రాంతంలో పాస్పోర్ట్‌లో గల కమర్షియల్ గ్యాస్ సిలిండర్లు పేలిపోవడంతో మంటలు ఎగిసిపడి షెటర్ సైతం పగిలిపోయి గది సైతం ధ్వంసం అవడంతో పాటు సెటర్లో గల పాస్పోర్ట్ పరికరాలన్నీ రోడ్డుపైకి ఎగిసిపడ్డాయి. ఈ క్రమంలో దారి గుండా వెళ్తున్న పరమేష్ అనే ఒక వ్యక్తికి మంటలు ఎగిసిపడడంతో తీవ్ర గాయాల పాలయ్యాడు. సమాచారం అందుకున్న కుషాయిగూడ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని ఫైర్ ఇంజన్లను రప్పించి మంటలు ఆర్పి తీవ్ర ప్రమాదం జరగకుండా అడ్డుకున్నారు. గ్యాస్ లీకేజీ కారణంగా గ్యాస్ సిలిండర్ పేలి మంటలు అంటుకొని ప్రమాదం జరిగి ఉంటుందని అనుమానిస్తున్నారు. ఫాస్ట్ ఫుడ్ సెంటర్ లో ఎవరూ లేని కారణంగా ప్రాణ్ నష్టం ఏమి జరగలేదని పోలీసులు తెలిపారు. తీవ్ర గాయాల పాలైన బాటసారి పరమేష్ అనే వ్యక్తిని చికిత్స నిమిత్తం గాంధీ ఆసుపత్రిలో చేర్పించారు.ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

ఓటర్ల జాబితా ధృవీకరణలో సమన్వయం అవసరం

-బూత్‌స్థాయి ఏజెంట్లను వీలైనంత త్వరగా నియమించుకోవాలి
-విరాజకీయ పార్టీలతో జిల్లా ఎన్నికల అధికారి ఆర్.వి.కర్ణన్

వివిధ పార్టీల సమావేశంలో మాట్లాడుతున్న కమిషనర్ ఆర్.వి.కర్ణన్, అదపు కమిషనర్ చంద్రకళ తదితరులు

హైదరాబాద్, మే 25,ప్రభాతవార్త: ఓటర్ల జాబితా ధృవీకరించడంలో పార్టీలు అధికారులతో సమన్వయం చేసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి ఆర్.వి.కర్ణన్ అధికారులను ఆదేశించారు. ఈమేరకు సోమవారం జీహెచ్ఎంసి అదనపు కమిషనర్ (ఎన్నికలు)చంద్రకళతో కలిసి జిల్లా స్థాయి రాజకీయ పార్టీల సమావేశాన్ని నిర్వహించారు. దీనికి హైదరాబాద్ జిల్లాకు చెందిన వివిధ గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు హాజరయ్యారు. ఈసందర్భంగా ఆర్.వి.కర్ణన్ మాట్లాడుతూరాబోయే ఎన్నికలకు పారదర్శకమైన, కచ్చితమైన సమ్మిళిత ఓటర్ల జాబితాను నిర్ధారించడంలో తీసుకోవాలని జాగ్రతలపై వివరించారు. అలాగే సవరణ ప్రక్రియలో పాటించాల్సిన కాలపరిమితులు, విధానాలు బాధ్యతలకు సంబంధించి వివరాలు తెలిపారు. ఈ కార్యక్రమం సజావుగా జరిగేందుకు ఎన్నికల అధికారులకు సహకరించాలని రాజకీయ పార్టీల ప్రతినిధులను కోరారు. ఎన్నికల అధికారులు, రాజకీయ పార్టీల మధ్య సమన్వయం సాధించడంలో బూత్ స్థాయి ఏజెంట్ల కీలక పాత్రను కమిషనర్ నొక్కి చెప్పారు. హైదరాబాద్ జిల్లాలోని 15 అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలోని ప్రతి పోలింగ్ కేంద్రానికి తమ బిఎల్ఏలను లను వీలైనంత త్వరగా నియమించాలని అన్ని రాజకీయ పార్టీలను కోరారు. ఎన్నికల ప్రక్రియను బలోపేతం చేయడానికి, పారదర్శకత, జవాబుదారీతనంతో గరిష్ట ఓటర్ల భాగస్వామ్యాన్ని నిర్ధారించడానికి నిరంతర సంప్రదింపులు జరపాలని, అవసరమైన సమాచారాన్ని సకాలంలో సమర్పించాలని అధికారులకు తెలిపారు.

తుక్కుగూడలో హౌస్ లిస్టింగ్ సెన్సెస్ ఆకస్మిక తనిఖీ..

శంషాబాద్ సర్కిల్ పరిధిలోని తుక్కుగూడ, మార్కెట్ లేన్ వెనుక ఉన్న హెచ్ఎల్‌బి నెం. 29 30 వద్ద కొనసాగుతున్న సెన్సస్ హౌస్ లిస్టింగ్, ఎన్యూమరేషన్ బిఎల్ఓ కార్యకలాపాలను జీహెచ్ఎంసి కమిషనర్,ప్రిన్సిపల్ సెన్సస్ ఆఫీసర్ ఆర్.వి. కర్ణన్ సోమవారం ఉదయం తనిఖీ చేశారు. ఈసందర్భంగాక్షేత్రస్థాయి గణన ప్రక్రియను సమీక్షించారు. సెన్సస్, ఎస్ఐఆర్ కార్యకలాపాలను సమర్ధవంతంగా అమలు చేయడానికి కచ్చితమైన, క్రమబద్ధమైన డేటా ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు. అలాగే క్షేత్రస్థాయిలోని గణన, పర్యవేక్షక సిబ్బందితో మాట్లాడారు. అలాగే సిబ్బంది పనితీరును కఠినంగా పర్యవేక్షించాలని నొక్కి చెప్పారు. నిర్ణీత కాలపరిమితిలోగా అత్యంత కచ్చితత్వంతో గణన పనులను పూర్తి చేయాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు.

నేత్రపర్వం కళాశక్తి నృత్య నీరాజనం

కళాకారుల నృత్య నీరాజనం, నృత్యరూపకంలో దృశ్యాలు

రవీంద్రభారతి, మే 25 ప్రభాతవార్త : ప్రముఖ సాంస్కృతిక ట్రస్టు కళాశక్తి ఆధ్వర్యంలో రవీంద్రభారతి ప్రధాన మందిరంలో సంస్థ 20 వార్షికోత్సవ వేడుకలను పురస్కరించుకొని ప్రముఖ కూచిపూడి నాట్యగురువు సుష్మ ఉదయ్ మహంతి శిష్యబృందంచే కూచిపూడి నృత్యశైలిలో నృత్యనీరాజనం, జయదేవ అష్టపదిల ఆధారంగా రసగోపాలం 2.0 నృత్యరూపకం అద్భుతంగా ప్రదర్శింపబడి హాజరైన అశేష ప్రేక్షకులు, కళాప్రియులకు నేత్రపర్వం కావించాయి. ముందుగా కళాకారిణులు గణపతికౌత్వం, అఖిలాదేశ్వరి పుష్పాంజలి, ఝుంఝుం పుష్పాంజలి, జనుతశబ్దం, అలిమేలుమంగ, అన్నమాచార్య కీర్తనలు బ్రహ్మమొక్కటే, ముద్దుగారే యశోద, ఈనగ మనసుకురాని త్యాగరాజ కీర్తన, అష్టలక్ష్మి స్తోత్రం, రామజోగిమందు రామదాసు కీర్తన, కీర్తింతు నర్తన గణనాథుని తదితర అంశాలతో కూచిపూడి నృత్యనీరాజనం కావించి ఆహుతులను తన్మయుల్ని చేశారు. తదనంతరం రసగోపాలం 2.0 కూచిపూడి నృత్యరూపకం ప్రముఖ పాత్రల్లో కృష్ణగా ఘంటసాల లహరి సంజీవ్; రాధగా సుష్మ ఉదయ్ మహంతి; సఖిగా కనిష్కలతోపాటు గోపికలు, దశావతారాల్లో పలువురు కళాకా రిణిలు అద్భుతంగా నర్తించి ప్రేక్షకుల మన్ననలు, ప్రశంసలందుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా విచ్చేసిన సుప్రసిద్ధ నాట్యగురువులు భాగవ తుల సేతురాం, స్వాతి సోమనాథ్‌లు ముందుగా ప్రముఖ కళాకారులు డా. అమ లాపురం కన్నారావు, వెంపటి శ్రీవల్లిశర్మలను ఘనంగా సత్కరించి తదుపరి నేటి ప్రదర్శనల్లో పాల్గొన్న కళాకారిణులను ఘనంగా సన్మానించి శుభాభినందనలు తెలిపారు. 20వ వార్షికోత్సవ వేడుకలు జరుపుకొంటున్న కళాశక్తి సాంస్కృతిక ట్రస్టును, సంస్థ నాట్యగురువు సుష్మ ఉదయ్ మహంతికి శుభాకాంక్షలు తెలిపి ఎంతగానో అభినందించారు.

ఉరివేసుకుని నేపాల్ మహిళ ఆత్మహత్య

హైదరాబాద్, మే 25 ప్రభాతవార్త : బాగ్ అంబర్‌పేట్‌లోని సెంట్రల్ ఎక్సైజ్ కాలనీలో గల జీహెచ్ఎంసీ పార్కులో ఒక మహిళ చెట్టుకు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు ఆరోపణలు వచ్చాయి.మృతురాలిని నేపాల్‌కు చెందిన కాలా సావంత్‌గా గుర్తించారు.పోలీసు వర్గాల సమాచారం ప్రకారం, ఆమె తన భర్తతో జరిగిన గొడవ కారణంగా ఈ తీవ్రమైన చర్యకు పాల్పడినట్లు అనుమానిస్తున్నారు. ఈ ఘటనకు దారితీసిన కచ్చితమైన పరిస్థితులు ఇంకా తెలియాల్సి ఉంది.స్థానికులు మృతదేహాన్ని గమనించి వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. అంబర్‌పేట్ పోలీస్ స్టేషన్ అధికారులు సంఘటనా స్థలానికి చేరుకుని, మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని, పోస్ట్‌మార్టం పరీక్ష కోసం ఉస్మానియా ఆస్పత్రికి పంపించారు.కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

టిటిడి శ్రీవారి దేవాలయంలో ఘనంగా ప్రారంభమైన వసంతోత్సవం

సైఫాబాద్, మే 25 ప్రభాతవార్త: హిమాయత్‌నగర్‌లోని టిటిడి శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయంలో సోమవారం సాయంత్రం వసంతోత్సవం కార్యక్రమం ఘనంగా ప్రారంభమైంది. సాయంత్రం 6 గంటలకు దేవాలయంలో వేద పండితుల మంత్రోచ్చరణలు, సన్నాయి మేళాల నడుమ అంకురార్పణ కార్యక్రమంతో వసంతోత్సవం ప్రారంభమైంది. అనంతరం అర్చకులు, పూజారులు స్వామి వారికి ప్రత్యేకంగా పూజలు నిర్వహించారు. భక్తులకు తీర్థప్రసాదాల వితరణతోపాటు అన్న ప్రసాదం కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో టిటిడి ఎఈవో యు.రమేష్, అధికారులు శ్రీనివాస్‌మణికంత, లక్ష్మిపతి, ఉద్యోగులు, సిబ్బంది, శ్రీవారి సేవకులు పాల్గొని భక్తులకు సేవలు అందించారు. మంగళ, బుధ, గురువారాల్లో దేవాలయంలో ఉదయం 10 గంటలకు స్నపన తిరుమంజనం, సాయంత్రం 6 గంటల నుంచి 7 గంటల వరకు ఊయ్యాల సేవ, 7.30 గంటల నుంచి 8.30 గంటల వరకు స్వామి వారికి తిరుచ్చి సేవ కార్యక్రమాలు జరుగునున్నాయి. ప్రతి రోజు తీర్థప్రసాదాలతోపాటు అన్న ప్రసాద వితరణ కార్యక్రమం జరుగుతుందని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి కృపకు పాత్రలు కావాలని రమేష్ విజ్ఞప్తి చేశారు.

ఉమ్మడి దేవాలయాల వృత్తిదారుల సంఘం నూతన అధ్యక్షులుగా సుదర్శన్

ఉమ్మడి దేవాలయాల వృత్తిదారుల సంఘం నూతన అధ్యక్షులుగా ఎన్నికైన గట్టు సుదర్శన్‌ను సన్మానిస్తున్న సంఘం ప్రతినిధులు

చాంద్రాయణగుట్ట, మే 25, ప్రభాతవార్త : ఉమ్మడి దేవాలయాల వృత్తిదారుల సంఘం నూతన అధ్యక్షులుగా గట్టు సుదర్శన్ ఏకగ్రీవంగా ఎన్నికైయ్యారు. వచ్చే ఆషాఢ మాసంలో జరిగే బోనాల ఉత్సవాలను ఆయా అమ్మవారి ఆలయాల వద్ద వృత్తిదారుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తారు. ఇందు కోసం నూతన కమిటీని ఎన్నుకున్నారు. లాల్‌దర్వాజా పూల్‌బాగ్ శ్రీ వేంకటేశ్వరస్వామి దేవస్థానం ఆవరణలో సంఘ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా గట్టు సుదర్శన్ మాట్లాడుతూ వచ్చే మహంకాళి బోనాల జాతరను ఉమ్మడి దేవాలయాల వృత్తిదారుల సంఘం నేతృత్వంలో ఘనంగా నిర్వహిస్తామన్నారు. సంఘంలో కోశాధికారిగా పనిచేసిన అనుభవం, పెద్దల సహకారంతో తన కర్తవ్యాన్ని చిత్తశుద్ధితో నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈ సమావేశంలో సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు పేరోజి మహేశ్వర్, సంఘం సలహాదారులు నాగిల కృష్ణ, బొమ్మరాజు దేవేందర్, పేరోజి ప్రదీప్ కుమార్, ప్రధాన కార్యదర్శి కొల్లూరు జ్ఞానేశ్వర్, కోశాధికారి బొమ్మరాజు రాజు, ఉపాధ్యక్షులు దేవులపల్లి పాండు, కొల్లూరు వెంకటేష్, బర్గెల జగదీష్, సహ ప్రధాన కార్యదర్శి సిహెచ్.మలేష్, మల్కాజిగిరి నరేష్, పేరోజి సురేందర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

గాజులరామారంలో ఆక్రమణల తొలగింపు

ఆక్రమణలను తొలగిస్తున్న దృశ్యం

జీడిమెట్ల, మే 25, ప్రభాతవార్త

సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ ఆదేశాల మేరకు గాజులరామారం సర్కిల్ డిప్యూటీ కమిషనర్ యు. వెంకట్రాములు పర్యవేక్షణలో టౌన్ ప్లానింగ్ సిబ్బంది భారీ ఆక్రమణల తొలగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. రామ్‌కీ అపార్ట్‌మెంట్స్ నుంచి మహాదేవపురం వరకు రహదారికి ఇరువైపులా ఉన్న అనధికారిక షాపులు, తోపుడు బండ్లు, ఫుట్‌పాత్‌లను ఆక్రమించి ఏర్పాటు చేసిన తాత్కాలిక నిర్మాణాలను జేసీబీల సహాయంతో తొలగించారు. ఈ మార్గంలో రోజురోజుకూ ట్రాఫిక్ సమస్యలు పెరుగుతుండటంతో పాటు కాలినడకన వెళ్లే ప్రజలు ప్రమాదాలకు గురవుతున్న నేపథ్యంలో అధికారులు ఈ చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ఆక్రమణల కారణంగా వాహనదారులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా డిప్యూటీ కమిషనర్ యు. వెంకట్రాములు మాట్లాడుతూ, రోడ్లను ఆక్రమించి వ్యాపారాలు నిర్వహించడం వల్ల ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం కలుగుతోందని అన్నారు. మరోసారి ఎవరైనా రహదారులపై ఆక్రమణలకు పాల్పడితే వారి సామగ్రిని స్వాధీనం చేసుకోవడంతో పాటు చట్టపరమైన చర్యలు కూడా తీసుకుంటామని హెచ్చరించారు. వ్యాపారులు మున్సిపల్ నిబంధనలు పాటిస్తూ నగర రవాణా వ్యవస్థ సజావుగా సాగేందుకు సహకరించాలని కోరారు.

ఐఎన్‌టియూసి మేడ్చల్ జిల్లా అధ్యక్షుడిగా రవికాంత్



నియామక పత్రాన్ని అందు కుంటున్న రవికాంత్

దుండిగల్, మే 25, ప్రభాతవార్త

భారత జాతీయ కార్మిక కాంగ్రెస్ (ఐఎన్‌టీయూసీ) ఆధ్వర్యంలో కార్మిక ఉద్యమాన్ని మరింత బలోపేతం చేసే దిశగా అత్వెల్లి రవికాంత్‌ను మేడ్చల్ జిల్లా అధ్యక్షుడిగా నియమించారు. ఈ సందర్భంగా ఐఎన్‌టీయూసీ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ సంజీవ రెడ్డి చేతుల మీదుగా రవికాంత్ నియామక పత్రాన్ని అందుకున్నారు. ఈ కార్యక్రమానికి ఐఎన్‌టీయూసీ ఉపాధ్యక్షుడు, తెలంగాణ జలమండలి అధ్యక్షుడు మొగుళ్ల రాజిరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై రవికాంత్‌కు శుభాకాంక్షలు తెలిపారు. కార్మికుల హక్కుల పరిరక్షణ, సంక్షేమం, ఉద్యోగ భద్రత కోసం మరింత సమర్థవంతంగా పనిచేయాలని ఆకాంక్షి ంచారు. అలాగే ఐఎన్‌టీయూసీ కార్యదర్శి చంద్రశేఖర్‌తో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కార్మికుల సమస్యల పరిష్కారం, సంక్షేమ పథకాల అమలు, ఉద్యోగుల హక్కుల సాధనలో ఐఎన్‌టీయూసీ ఎల్లప్పుడూ ముందుంటుందని తెలిపారు. అత్వెల్లి రవికాంత్ నాయకత్వంలో మేడ్చల్ జిల్లాలో కార్మిక ఉద్యమం మరింత బలోపేతం అవుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. కార్మికుల ఐక్యతే మా బలం - కార్మికుల సంక్షేమమే మా లక్ష్యం అనే నినాదంతో కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో సాగింది. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రోటోకాల్ అండ్ కోఆర్డినేషన్ వైస్ చైర్మన్ బి. కిషోర్ రెడ్డి, ఐఎన్‌టీయూసీ నాయకులు, పాల్గొన్నారు.

బిఆర్ఎస్ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం

సమావేశానికి తరలివెళ్లుతున్న కార్పోరేటర్ నాయకులు.

బేగంపేట మే 25,ప్రభాతవార్త

కూకట్‌పల్లి నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం సోమవారం ఎన్ కే ఎన్ ఆర్ గార్డెన్స్‌లో జరిగింది. ఈ సమావేశానికి బేగంపేట బీఆర్ఎస్ మాజీ కార్పోరేటర్ టి.మహేశ్వరి శ్రీహరి,డివిజన్ మాజీ అధ్యక్షుడు పొన్నబోయిన సురేష్ యాదవ్‌ల ఆధ్వర్యంలో బేగంపేట డివిజన్ నాయకులు కార్యకర్తలతో కల్సి వెళ్లారు. ఈ సందర్భంగా మాజీ కార్పోరేటర్ టి.మహేశ్వరి శ్రీహరి మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వ హాయాంలోనే కూకట్‌పల్లి నియోజకవర్గం బేగంపేట డివిజన్ లో ఎన్నో అభివృద్ధి పనులు చేయడం జరిగిందన్నారు. ఎన్నికల సమయంలో మహిళలకు తులం బంగారం ఇస్తామంటూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేసిందన్నారు. అబద్దపు హామీలతో కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తుందని అన్నారు. పెద్ద ఎత్తున కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశానికి తరలి వెళ్లిన వారిలో టి.శ్రీహరి, పొన్నబోయిన సురేష్ యాదవ్,నరేష్,సామాల పాండు,బంగారి శ్రీను కార్యకర్తలు ఉన్నారు.

మొహర్రం ఏర్పాట్లపై ఎమ్మెల్సీ సమావేశం

మొహర్రం అభివృద్ధి పనుల గురించి జెడ్సి సత్యనారాయణతో చర్చిస్తున్న ఎమ్మెల్సీ మిర్జా రియాజుల్ హసన్ అఫంది

చాంద్రాయణగుట్ట, మే 25, ప్రభాతవార్త : మొహర్రం సందర్భంగా డబీర్‌పురా బీబీకా అలావా నుండి ప్రధాన ఊరేగింపు మార్గంలో పారిశుధ్య సమస్యలు తలెత్తకుండా తగిన చర్యలు చేపట్టాలని మజ్లిస్ పార్టీ ఎమ్మెల్సీ మిర్జా రియాజుల్ హసన్ అఫంది జీహెచ్ఎంసి చార్మినార్ జోనల్ కమిషనర్ సత్యనారాయణను కోరారు. సోమవారం నర్కిపూల్‌బాగ్‌లోని జోనల్ కార్యాలయంలో అధికారులతో సమావేశమైన ఎమ్మెల్సీ పారిశుధ్యం, తాగునీరు, వీధి దీపాలు, రోడ్ల మరమ్మతులు, డ్రైనేజీ తదితర సమస్యలపై చర్చించారు. అన్ని శాఖల అధికారులు పరస్పరం సమన్వయంతో పనిచేసి మొహర్రం సంతాప దినాలను విజయ వంతం చేయాలని సూచించారు.

అభివృద్ధి పనులపై చర్చించిన ఎమ్మెల్యే

యాకుత్‌పురా నియోజకవర్గ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనుల వేగం పెంచి, వర్షాకాలానికి ముందే నాలాలలో పూడికతీత పనులను పూర్తి చేయాలని ఆ నియోజక వర్గ శాసనసభ్యులు జాఫర్ హుస్సేన్ మేరాజ్ అధికారులను ఆదేశించారు. జెడ్సి సత్యనారాయణ, ఇంజనీరింగ్, ఎలక్ట్రికల్, శానిటేషన్, ప్రాజెక్ట్స్ అధికారులతో సమావేశమై దిశా నిర్దేశం చేశారు. ఈనెల 28న జరుపుకునే బక్రీదు పండుగకు పారిశుధ్య సమస్య లేకుండా చూడాలన్నారు. జంతు వ్యర్థాల తరలింపుకు ప్రత్యేక వాహనాలను, పర్యవేక్షకులను నియమించాలని సూచించారు. ఈ సమావేశంలో ఎస్ఇ ఇందిరాదేవి, ఈఈ యాదగిరి, డిఈ సత్యనారాయణరెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

ప్రజావాణిలో పారిశుధ్యంపై అర్జీ

సోమవారం జెడ్సి కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో సంతోష్‌నగర్ సర్కిల్లో పారిశుధ్య సమస్యను పేర్కొంటూ ఒక ఫిర్యాదు అందింది. ప్రజల ప్రజావాణి ద్వారా బస్తీ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావాలని జెడ్సి సత్యనారాయణ కోరారు. ఈ కార్యక్రమంలో అధికారులు దేవజా, రాజారావు, సత్యనారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జలమండలి గుర్తింపు సంఘం ఎన్నికల్లో త్రిశూలం గుర్తును గెలిపించాలి : రాజిరెడ్డి

జలమండలి గుర్తింపు సంఘం ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న మొగుళ్ళ రాజిరెడ్డి, చిత్రంలో ధర్పెల్లి రాజశేఖర్ తదితరులు

హైదరాబాద్, మే 25 ప్రభాతవార్త

అనేక దశాబ్దాలుగా పోరాటాలు చేసి జలమండలి ఉద్యోగ, కార్మికుల అనేక సమస్యలు పరిష్కరించిన చరిత్ర ఐఎన్‌టీయూసీ అనుబంధ తెలంగాణ జలమండలి ఎంప్లాయిస్ యూనియన్‌కు ఉందని యూనియన్ అధ్యక్షుడు, ఐఎన్‌టీయూసీ రాష్ట్ర ముఖ్య ఉపాధ్యక్షుడు మొగుళ్ళ రాజిరెడ్డి అన్నారు. జలమండలి గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికల సందర్భంగా సోమవారం వనస్థలిపురం పరిధిలోని సాహెబ్‌నగర్, హెచ్ఎండబ్ల్యూఎస్ ఎస్‌బీ కార్యాలయంలో సోమవారం మొగుళ్ళ రాజిరెడ్డితోపాటు మాజీ కార్పొరేటర్, ఫ్లోర్ లీడర్ ధర్పెల్లి రాజశేఖర్ తదితరులు ఎన్నికల ప్రచారం నిర్వహించి, ఉద్యోగ, కార్మికులను కలసి త్రిశూలం గుర్తుకు ఓటు వేసి జలమండలి ఎంప్లాయిస్ యూనియన్‌ను గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా మొగుళ్ళ రాజి రెడ్డి మాట్లాడుతూ జలమండలి కార్మికుల హక్కుల పరిరక్షణ, సంక్షేమం మరియు భవిష్యత్తు కోసం ఐక్యంగా ముందుకు సాగాల్సిన సమయం ఆసన్నమైందని పేర్కొన్నారు. జలమండలిలోని అన్ని విభాగాల్లో పోస్టుల అప్‌గ్రేడేషన్ చేసి ఉద్యోగులకు న్యాయమైన ప్రమోషన్లు కల్పించేందుకు కట్టుబడి ఉన్నామని తెలిపారు. ఉద్యోగులు, పెన్షనర్లు మరియు వారి కుటుంబాలకు తెలంగాణ ప్రభుత్వ ఈ.హెచ్.ఎస్ పథకం ద్వారా పూర్తిస్థాయి క్యాష్‌లెస్ వైద్య సేవలు అందించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. జూన్ 6న జరిగే గుర్తింపు సంఘం ఎన్నికల్లో త్రిశూలం గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కార్మికులను మొగుళ్ళ రాజిరెడ్డి కోరారు. ధర్పెల్లి రాజశేఖర్ మాట్లాడుతూ విధి నిర్వహణలో ప్రమాదవశాత్తు మరణించిన లేదా వికలాంగులైన ఉద్యోగులకు రూ.50 లక్షల పరిహారం, కుటుంబ సభ్యులకు తక్షణ కరుణా నియామకాలు కల్పించే దిశగా పోరాటం కొనసాగిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో వాటర్ వర్క్స్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షుడు కే. రాజిరెడ్డి, టి.జె.ఎం.ఈ.యు ప్రధాన కార్యదర్శి రాఘవేంద్ర రాజ్ నేతలు ఈ.చంద్రశేఖర్, సైద్ అక్తర్‌అలీ, బి.జై రాజ్, కె.ఆనంద్‌రెడ్డి, బి.శంకర్ ప్రకాష్, బి.నర్సింగ్‌రావు, సి.రాజు, ఇందూరి తిరుపతి, వినోద్‌గౌడ్, వి.కృష్ణ, రాములుముదిరాజ్, మజారుద్దీన్, సత్య బాబు, జై శంకర్, సాయిలు, విట్టల్ బాబు, నర్సింగ్ రాజు, బాలకృష్ణ, రాజేష్ నాయక్, వామన్, గణేష్ నాయక్, విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

విఖ్యాత వాగ్గేయకారుడు తాళ్లపాక అన్నమాచార్య : వివేక్

చిక్కడపల్లి త్యాగరాయగానసభలో అన్నమయ్య కీర్తనల సంగీత నృత్య ప్రదర్శన నిర్వహించిన దృశ్యం

చిక్కడపల్లి మే 25 ప్రభాతవార్త ;

విఖ్యాత వాగ్గేయకారుడు శ్రీ తాళ్లపాక అన్నమాచార్య 618వ జయంతిని పురస్కరించుకుని నగరంలో నిర్వహించిన అన్నమయ్య కీర్తనల సంగీత నృత్య ప్రదర్శన ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకుంది. సోమవారం చిక్కడపల్లి త్యాగరాయగానసభలో ఎస్ కె ఎన్ ఫౌండేషన్ నిర్వహణలో జరిగిన ఈ కార్యక్రమంలో కాటూరి రాజా, సాయి శివాని, కృష్ణకుమారి, మనోజ్ఞ, జ్యోతిర్మయిల శిష్య బృందం అద్భుత ప్రదర్శనలతో అలరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో పబ్లిక్ సర్వీస్ కమిషన్ పూర్వ సభ్యుడు వివేక్, సంఖ్యాశాస్త్రవేత్త దైవజ్ఞ శర్మ ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. తాత్విక, ఆధ్యాత్మిక, శృంగార, సామాజిక స్పృహ కలిగిన వేలాది కీర్తనలను అన్నమయ్య మానవాళికి అందించారని కొనియాడారు. నేడు అన్నమయ్య కీర్తనలు ప్రపంచ వ్యాప్తంగా విశేష ప్రచారంలో ఉన్నాయని వారు పేర్కొ న్నారు. సభ ప్రారంభంలో సంస్థ స్థాపకుడు డాక్టర్ వెంకట్ ఫౌండేషన్ వార్షిక నివేదికను సమర్పించారు. కార్యక్రమంలో పలువురు ప్రముఖులు, సంగీత, నృత్య అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

డాక్టర్ అప్పికట్ల భరత్ భూషణ్‌కు జీవిత సాఫల్య పురస్కారం

డాక్టర్ అప్పికట్ల భరత్ భూషణ్‌కు జీవిత సాఫల్య పురస్కారం ప్రధానం చేసిన దృశ్యం

చిక్కడపల్లి, మే 25 (ప్రభాతవార్త):

సామాజిక సేవా రంగంలో విశేష సేవలు అందించిన విశ్రాంత ఐఆర్‌పీఎస్ అధికారి డాక్టర్ అప్పికట్ల భరత్ భూషణ్‌ను జీవిత సాఫల్య పురస్కారం తో సోమవారం సత్కరించారు. బాగ్ లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో బంధు సొసైటీ అధినేత పి.వీరాస్వామి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఈ పురస్కార ప్రధానోత్సవ కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. ముఖ్య అతిథిగా విచ్చేసిన మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింహులు, ఇతర ప్రముఖులు భరత్ భూషణ్‌కు అవార్డును అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. సభలో వక్తలు మాట్లాడుతూ ఆల్ ఇండియా సివిల్ సర్వీసెస్ రాసి ఐఆర్‌పీఎస్ అధికారిగా రైల్వేలో సుదీర్ఘకాలం పాటు విశిష్ట సేవలు అందించి, ఉన్నతాధికారుల ప్రశంసలు అందుకున్నారని కొనియాడారు. బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా బంధు సొసైటీకి, సమాజానికి ఆయన అందిస్తున్న సేవలు ఎంతో ఆదర్శనీయమని వక్తలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బంధు సొసైటీ ప్రధాన కార్యదర్శి ఇ. దేవాదానం, కోశాధికారి కె. వెంకటేశ్వరరావు, ఉపాధ్యక్షులు అంకుశయ్య, సహాయ కార్యదర్శి హంస రాజు, కార్యవర్గ సభ్యులు దయానంద్, హరినాథ్ పాల్గొన్నారు.

పార్టీ కార్యకర్త సురేందర్‌కు కెటిఆర్ పరామర్శ

చిక్కడపల్లి మే 25 (ప్రభాతవార్త) : ఇచ్చిన మాట మేరకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కేటీఆర్ సోమవారం ముషీరాబాద్ నియోగజకవర్గం అడిక్ మెట్ డివిజన్ పార్టీ నేత కె.సురేందర్ అనారోగ్య సమస్యలతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకుని పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని, కుటుంబ క్షేమ సమాచారాలను అడిగి లుసుకున్నారు. ముషీరాబాద్‌కు చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ కార్యకర్త సురేందర్ అనారోగ్యంతో ఉన్నారని ఆయన కొడుకు ఉమాశంకర్ ఎక్స్ (ట్విట్టర్) వేదికగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ దృష్టికి తీసుకువచ్చారని తెలిసిందే. దీనికి కేటీఆర్ స్పందిస్తూ సురేందర్‌ను త్వరలోనే కలుస్తాను అని మాట ఇచ్చారు. ఇచ్చిన మాట మేరకు కేటీఆర్ ఆదివారం ముషీరాబాద్ నియోగజకవర్గానికి వెళ్లి అనారోగ్య సమస్యలతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సురేందర్‌ను పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని, కుటుంబ క్షేమ సమాచారాలను అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యసాయం అందించాలని డాక్టర్లకు సూచించిన కేటీఆర్ సురేందర్ కుటుంబసభ్యులకు ఆర్థిక సహాయం అందించారు. కేటీఆర్ వెంట మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్, ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్‌ఉ, సురేందర్ కుటుంబసభ్యులు అనురాధ తదితరులు పాల్గొన్నారు.

సురవరం ప్రతాపరెడ్డి తెలంగాణ అస్తిత్వ ఉద్యమ ప్రతీక : ఆచార్య కొలకలూరి ఇనాక్

చిక్కడపల్లి మే 25 (ప్రభాతవార్త):

సురవరం ప్రతాపరెడ్డి తెలంగాణ అస్తిత్వ ఉద్యమ ప్రతీక అని శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం పూర్వ ఉపకులపతి ఆచార్య కొలకలూరి ఇనాక్ అన్నారు. ఎందరో మహానుభావులు మధురస్మృతులలో భాగంగా సోమవారం చిక్కడపల్లి త్యాగరాయ గానసభలోని కళా మారుతీ కళా వేదికలో గానసభ నిర్వహణలో అధ్యక్షుడు కళావీఎస్ జనార్ధన మూర్తి అధ్యక్షతన సాహితీ వేత్త , పత్రికా రచయిత , ఉద్యమ కారులు సురవరం ప్రతాపరెడ్డి సంస్మరణ సమావేశం జరిగింది. ముఖ్య అతిథిగా ఆచార్య కొలకలూరి ఇనాక్ పాల్గొని మాట్లాడుతూ సురవరం ప్రతాప రెడ్డి గోల్కొండ పత్రిక సంపాదకుడు గా తెలంగాణ సాయుధ పోరాటం లోనూ అనంతరం తొలి తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో కీలక పాత్ర పోషించారని వివరించారు. రాజకీయాలకు అతీతంగా ఆయన అందరి అభిమానం పొందిన నిస్వార్థ నాయకుడని కొనియాడారు. సభలో అభినందన సంస్థల కార్యదర్శి డాక్టర్ ఈ భవాని, సంఘ సేవకులు పిఎస్ఆర్. గాయని రాధా రాణి తదితరులు పాల్గొన్నారు.

బక్రీద్ పండుగ సందర్భంగా బహదూర్‌పురలో అన్ని ఏర్పాట్లు : జోనల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి

మీరాలం ఈద్గాలో పర్యటిస్తున్న ఎమ్మెల్యే మహ్మద్ ముబీన్,జోనల్ కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డి

మైలార్‌దేవ్‌పల్లి,మే 25 ప్రభాతవార్త : బహదూర్‌పుర నియోజకవర్గం ఎమ్మెల్యే మహ్మద్ ముబీన్ సోమవారం రాజేంద్రగర్ జోన్ జోనల్ కమిషనర్ సోలిపేట శ్రీనివాస్ రెడ్డితో కలిసి నియోజకవర్గంలోని మీరాలం ఈద్గా,బహదూర్‌పుర నాలా, చందూలాల్ బారాదరి స్పోర్ట్స్ కాంపెక్స్ జహనుమా, ఫలక్‌నుమా,ఇంజన్‌బౌలి తదితర ప్రాంతాలలో పలు ప్రాంతాలలో పర్యటించారు. బక్రీద్ పండుగ సందర్భంగా పలు ప్రాంతాలలో కొనసాగుతున్న అభివృద్ధి నిర్మాణ పనులు. రహదారులు, డ్రైనేజీలు,పారిశుధ్య నిర్వాహణ,వీధి దీపాలు తదితర పనులను వారు పరిశీలించారు. ఈ సందర్భంగా రాజేంద్రనగర్ జోన్ జోనల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ పనులలో ఎటువంటి ఆలస్యం జరగకుండ వేగంగా పూర్తి చేయాలని, బక్రీద్ పండుగ సందర్భంగా ప్రజలకు ఇబ్బందులు కలగకుండ ప్రత్యేక పారిశుధ్య పనులు చేపట్టాలనిసంబంధిత అధికారులను ఆదేశించారు. బక్రీద్ పండుగ రోజున చారిత్రక మీరాలం ఈద్గాలో జరగనున్న ప్రార్థనలకు ఎలాంటి అసౌకర్యం లేకుండ అవసరమైన ఏర్పాట్లు చేశామని ఆయన తెలిపారు. జంతు వ్యర్ధ పదార్ధాలను తరలించేందుకు అన్ని ప్రాంతాలలో ప్రత్యేక వాహనాలు,జెసిబిలను ఉంచాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు, బహదూర్‌పుర ఫలక్‌నుమా డిఎంసిలు అరుణ కుమారి,సఫీ ఉల్లా,రాజేంద్రనగర్ జోన్ ఎస్ఈ నరేందర్ గౌడ్,ఈఈ శేషయ్య,డిఈలు,ఏఈఈల అధికారులు పాల్గొన్నారు.

1969 తెలంగాణ ఉద్యమకారులను ప్రభుత్వం గుర్తించి అదుకోవాలి

సమావేశంలో మాట్లాడుతున్న చక్రహరి రామరాజు

సైఫాబాద్, మే 25 ప్రభాతవార్త: తెలంగాణ తొలి, మలి దశ తెలంగాణ ఉద్యమకారులను ప్రభుత్వం గుర్తించి తగు న్యాయం చేయాలని 1969 తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారుల సంఘం డిమాండ్ చేసింది. సోమవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సంఘం రాష్ట్ర అధ్యక్షుడు చక్రహరి రామరాజు, సీనియర్ ఉపాధ్యక్షుడు వనం చంద్రమౌళి, ఉపాధ్యక్షుడు కె.సీతారామిరెడ్డి తదితరులు మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం 1969 ఉద్యమకారులను గుర్తించకపోగా, దగ్గరకు కూడా రానీయలేదని,ఆరోపించారు. 1969లో జరిగిన తెలంగాణ ఉద్యమంలో పోలీసుల దమన కాండ వల్ల 369 మంది కాల్పుల్లో మృతి చెందారని, వేలాది మంది గాయపడ్డారని, జైలుపాలైనారని, కుటుంబాలు, జీవితాలు చిన్నాభిన్నమైనాయని వారు ఆందోళన వ్యక్తం చేశారు. 3 వంతుల మంది లోకాన్ని విడిచిపెట్టి పోయారని, మిగిలి ఉన్న వారిలో అంతా 75 సంవత్సరాలకు పైబడినవారేనని వీరంతా ఆర్థికంగా, ఆనారోగ్యంతో ఆనేక ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 1969 ఉద్యమ స్ఫూర్తితోనే మలిదశ ఉద్యమం కొనసాగి తెలంగాణను సాధించుకోవడం జరిగిందన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం 1969 ఉద్యమకారులను గుర్తించి గుర్తింపు కార్డులను పంపిణీ చేయాలని, 250 గజాల భూమిని కేటాయించాలని, నెలవారి గౌరవ భృతిని మంజూరు చేయాలని, ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రుల్లో ఉచితంగా వైద్య సౌకర్యం కల్పించాలని, అలాగే ఉచితంగా రవాణ సౌకర్యం కల్పించాలని వారు డిమాండ్ చేశారు. తమ డిమాండ్లపై ఈ మేరకు కె.కేశవరావు, ప్రొఫెసర్ ఎం. కోదండరామ్‌లకు వినతి పత్రాలను అందజేశామన్నారు. ఈ సమావేశంలో సంఘం ప్రతినిధులు గోవు చలినమ్మ, బంధు రుద్రమ్మ, ముట్టినేని వెంకటేశ్వర్‌రావు పాల్గొన్నారు.

సిఎంను కలిసిన కమ్మ కార్పొరేషన్ చైర్మన్ బండి రమేష్

రేవంత్ రెడ్డికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న రమేష్

కెపిహెచ్‌బి కాలనీ, మే 25, ప్రభాతవార్త

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని టిపిసిసి ఉపాధ్యక్షుడు, తెలంగాణ రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ చైర్మన్ బండి రమేష్ సచివాలయంలో సోమవారం కలిశారు. బండి రమేష్ ఇటీవలే రాష్ట్ర ప్రభుత్వం కమ్మ కార్పొరేషన్ చైర్మన్‌గా నియమించింది. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని ముఖ్యమంత్రిని కలిసిన రమేష్ ఆయనకు కృతజ్ఞతలు తెలియజేశారు. ముందుగా రమేష్ సీఎం రేవంత్‌కి పూల బొకే ఇచ్చి శాలువా కప్పి సన్మానించారు. తనపై విశ్వాసముంచి కార్పొరేషన్ చైర్మన్‌గా తనను నియమించినందుకు సీఎంకి రమేష్ కృతజ్ఞతలు తెలియజేశారు. సీఎం రేవంత్ రెడ్డి బండిరమేష్‌ను అభినందించారు. రాష్ట్రంలోని కమ్మసంఘాలన్నింటిని ఏక తాటిపైకి తీసుకువచ్చి రాష్ట్ర ప్రభుత్వ అభివృద్ధిలో భాగస్వామ్యం చేయాలని ఈ సందర్భంగా సీఎం సూచించారు. ఇచ్చిన పదవికి గౌరవం పెరిగేలా వన్నె తెచ్చేలా వ్యవహరించాలని కార్పొరేషన్ ద్వారా సంఘంలోని పేదల అభివృద్ధికి వారిలో రాజకీయ చైతన్యం తెచ్చేందుకు కృషి చేయాలన్నారు. పేద ప్రజల అభివృద్ధికి సంక్షేమానికి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్ళేందుకు అటు కార్యకర్తలను ఇటు కార్పొరేషన్‌కు చెందిన ఆయా సంఘాలను, సభ్యులను సమన్వయం చేస్తూ ముందుకెళ్లాలని సీఎం సూచించినట్లు బండి రమేష్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కమ్మ కార్పొరేషన్ డిప్యూటీ చైర్మన్ పరుచూరి మురళి తదితరులు పాల్గొన్నారు.

వాహన లైట్లపై ప్రత్యేక డ్రైవ్ : ఏసిపి శంకరరాజు

ట్రాఫిక్ పోలీసులు నిర్వహిస్తున్న ప్రత్యేక డ్రైవ్.

బేగంపేట మే 25,ప్రభాతవార్త

అధిక ప్రకాశం కలిగిన లైట్ల వినియోగాన్ని నియంత్రించాలని,తిరుమలగిరి ట్రాఫిక్ ఏసీపీ జి.శంకరరాజు అన్నారు. మల్కాజ్ గిరి పోలీసు కమీషనర్ ఆదేశాల మేరకు అదనపు డీసీపీ ట్రాఫిక్ 1సూచనల మేరకు తిరుమలగిరి ట్రాఫిక్ ఏసీపీ జి.శంకరరాజు ఆధ్వర్యంలో సోమవారం అనధికార వాహన లైట్లపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. ఈ తనిఖీలలో అధిక ప్రకాశం కలిగిన డాజ్లింగ్ వాహన లైట్ల వినియోగాన్ని నియంత్రించడం కోసమే ఈ తనిఖీలు నిర్వహిస్తున్నామన్నారు. ఇలాంటి లైట్ల వల్ల రాత్రి సమయంలో ఇతర వాహన దారులకు తీవ్ర అసౌకర్యం కలిగించడమే కాకుండా,తాత్కాలికంగా చూపు మందగింపుకు కారణమై రోడ్డు ప్రమాదాలకు దారి తీసే అవకాశం ఉందన్నారు. ఈ డ్రైవ్‌లో బేగంపేట ట్రాఫిక్ పోలీసుస్టేషన్ పరిధిలో 239కేసులు,తిరుమలగిరి ట్రాఫిక్ పోలీసుస్టేషన్ పరిధిలో 233కేసులు,అల్వాల్ ట్రాఫిక్ పోలీసుస్టేషన్ పరిధిలో 242కేసులు మొత్తం 714కేసులు నమోదు చేసామన్నారు. ప్రధానంగా హైబీమ్ అనధికార లైట్ల వినియోగం వాడటం వల్ల ఇతర వాహనదారులు ఇబ్బందులు పడుతారన్నారు. రోడ్డు భద్రత కోసం ట్రాఫిక్ నియమాలను తప్పని సరిగా పాటించాలని,అనధికార వాహన లైట్ల వినియోగాన్ని నివారించాలని ఏసీపీ జి.శంకరరాజు కోరారు. మల్కాజ్ గిరి ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో ఈ డ్రైవ్‌లను కొనసాగిస్తామని ఏసీపీ హెచ్చరించారు.

చాంద్రాయణగుట్ట దేవి దేవాలయంలో జరుగుతున్న అఖండ తాళసప్తాహంలో తెలంగాణ రాష్ట్ర శాసనసభ తొలి మాజీ స్పీకర్, ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి, చాంద్రాయణగుట్ట ఇన్‌స్పెక్టర్ గోపిలు తుంబురా ధరించి, తాళలతో భజనలు చేశారు. ఆలయంలో అమ్మవారిని, పాండురంగ విఠలేశ్వరుని దర్శించుకున్నారు. నిర్వాహకులు వారిని శాలువతో ఘనంగా సన్మానించి తీర్థప్రసాదాలు అందజేశారు.

పార్టీ నియమావళికి కట్టుబడి పనిచేయాలి

సమావేశంలో పాల్గొన్న నేతలు

సికింద్రాబాద్, మే 25 ప్రభాతవార్త: సికింద్రాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యాలయం వేదికగా సనత్ నగర్, ముషీరాబాద్ అసెంబ్లీ నియోజకవర్గాలకు కొత్తగా నియమితులైన డివిజన్ అధ్యక్షులతో సోమవారం సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సికింద్రాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు దీపక్ జాన్ నూతన నాయకులకు దిశానిర్దేశం చేస్తూ, పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ముఖ్యంగా సికింద్రాబాద్ జిల్లా కాంగ్రెస్‌లో టీమ్ వర్క్, క్రమశిక్షణతో కూడిన సంస్కృతిని పెంపొందించుకోవాలని, ప్రతి ఒక్కరూ పార్టీ నియమావళికి కట్టుబడి పనిచేయాలని ఆయన స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. పార్టీ శ్రేణుల్లో ఐక్యమత్యం ఉన్నప్పుడే అనుకున్న లక్ష్యాలను సాధించగలమని ఆయన చెప్పారు. దీనితో పాటు ఆయా డివిజన్ల పరిధిలో ప్రజలకు మరింత చేరువయ్యేలా తక్షణమే గ్రాస్‌రూట్ ఔట్‌రీచ్ (క్షేత్రస్థాయి) కార్యక్రమాలను ప్రారంభించాలని నూతన అధ్యక్షులకు దీపక్ జాన్ సూచించారు. నిరంతరం ప్రజల్లో ఉంటూ, వారి సమస్యల పరిష్కారానికి పోరాడుతూ పార్టీ జెండాను మరింత ఎత్తుకు తీసుకెళ్లాలని ఆయన ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

రెనోవా, ఆర్వీఎం వైద్యవిద్యా సంస్థలతో అంబేద్కర్ వర్సిటీ అవగాహన ఒప్పందాలు

వైద్యవిద్యా సంస్థలతో ఒప్పంద పత్రాలు మార్చుకుంటున్న వర్సిటీ ఉపకులపతి ఆచార్య ఘంటా చక్రపాణి.

జూబ్లీహిల్స్, మే 25, ప్రభాతవార్తః

ఎం.బి.ఏ, హాస్పిటల్ హెల్త్ కేర్ మేనేజ్మెంట్ కోర్సును అందించడానికి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం ప్రాంగణంలో ఉపకులపతి ఆచార్య ఘంటా చక్రపాణి సమక్షంలో రెనోవా ఇన్స్టిట్యూట్ ఆఫ్ హెల్త్ కేర్ మేనేజ్మెంట్, రెనోవా సెంచరీ హాస్పిటల్స్, ఆర్వీఎం విద్యా సంస్థలతో సోమవారం వేర్వేరుగా అవగాహన ఒప్పందాలు చేసుకున్నారు. ఒప్పంద పత్రాలపై రెనోవా విద్యా సంస్థ ప్రిన్సిపాల్, డా. వజీహుద్దీన్ అహ్మద్ వారిస్, ఆర్వీఎం విద్యా సంస్థ ప్రిన్సిపాల్ పి. రవీందర్, విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ డాక్టర్ ఎల్. విజయ కృష్ణా రెడ్డి ఆధ్వర్యంలో సంతకాలు చేసుకొని ఒప్పంద పత్రాలు మార్చుకున్నారు. కార్యక్రమంలో డైరెక్టర్ (అకడమిక్) ఆచార్య పుష్పా చక్రపాణి, డీన్ కామర్స్ బిజినెస్ మేనేజ్మెంట్ ఆచార్య ఐ. ఆనంద్ పవార్, ఆచార్య రాబింద్రనాథ్ సోలమన్, డా.వై. వెంకటేశ్వర్లు, ప్రొ.కిరణ్మయి, డా.పి. రాధాకృష్ణ పాల్గొన్నారు.

పవర్ బోర్‌లకు మరమ్మతులు జరిపించండి

అంబర్‌నగర్‌లో పర్యటిస్తున్న స్వరూపాగౌడ్ ఇతర నేతలు

సికింద్రాబాద్, మే 25 ప్రభాతవార్త: పార్సిగుట్ట అంబర్‌నగర్ ఎల్ నారాయణ నగర్ బస్తీలలో గత అనేక నెలలుగా పవర్ బోర్లు, చేతి పంపులు పాడైపోయి నిరుపయోగంగా మారాయి వాటిని తక్షణమే మరమ్మతులు జరిపించాలని మాజీ కార్పొరేటర్ పి. స్వరూపాగౌడ్ అధికారులను కోరారు. పాడైపోయిన పవర్ బోర్‌లను అధికారులకు చూపించారు. అధికారులు వాటిని వెంటనే మరమ్మతులు జరుపడం కోసం ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. అలాగే మహ్మద్‌గూడ నాలలో చాలా కాలంగా చెత్త నిలువలు పేరుకుపోయి తీవ్ర దుర్వాసన వ్యాపిస్తోందని, దీంతో స్థానికులు రోగాల బారిన పడుతున్నారని అమె తెలిపారు. కార్యక్రమంలో రవి ప్రసాద్ గౌడ్, ఓములు, బబ్లు, నాని, బాలయ్య గుప్తా, రాజు, శ్రీను పాల్గొన్నారు.

ఫుట్ ఓవర్ బ్రిడ్జిలు ఏర్పాటు చేయాలి : మహేష్ గుప్తా

కమిషనర్ సాబేర్ అలీకి వినతిపత్రం అందజేస్తున్న మహేష్ గుప్తా

నిజాంపేట్, మే 25, ప్రభాతవార్త

ప్రగతి నగర్ కాకతీయ హిల్స్, అలీప్ సర్కిల్ ప్రాంతాల్లో పెరుగుతున్న ట్రాఫిక్ రద్దీ నేపథ్యంలో ప్రజల భద్రత కోసం వెంటనే ఫుట్ ఓవర్ బ్రిడ్జిలు నిర్మించాలని అల్లాడి మహేష్ గుప్తా సోమవారం నిజాంపేట్ మున్సిపల్ కమిషనర్ సాబేర్ అలీకి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిరోజూ వేలాది మంది ప్రజలు, ముఖ్యంగా విద్యార్థులు, చిన్నారులు ప్రాణాలను పణంగా పెట్టుకుని రోడ్లు దాటుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. వేగంగా దూసుకెళ్తున్న వాహనాల కారణంగా ప్రమాదాల ముప్పు రోజురోజుకు పెరుగుతోందని పేర్కొన్నారు. ఎలాంటి అపరిస్థితులు తలెత్తకముందే అధికారులు స్పందించి ప్రజల రక్షణ కోసం తక్షణ చర్యలు చేపట్టాలని కోరారు. ప్రజల సౌకర్యం, భద్రత దృష్ట్యా ఫుట్ ఓవర్ బ్రిడ్జిల నిర్మాణం అత్యవసరమని పేర్కొంటూ సమస్యను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఉప్పల వంశీ కిషోర్ గుప్తా, పాంపాటి రాజేష్, సాయి కిరణ్, నిజాం వంశీ తదితరులు పాల్గొన్నారు.

క్రీడలు యువత భవిష్యత్తుకు మార్గం : జాలిగం రాకేష్

వీకెండ్ క్రికెట్ టోర్నమెంట్‌లో పాల్గొన్న రాకేష్

జీడిమెట్ల, మే 25, ప్రభాతవార్త

కుత్బుల్లాపూర్ పరిధిలోని హనుమాన్ క్రికెట్ గ్రౌండ్స్‌లో సోమవారం నిర్వహించిన వీకెండ్ క్రికెట్ టోర్నమెంట్‌లో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు జాలిగం రాకేష్ పాల్గొని యువతతో కలిసి సందడి చేశారు. టోర్నమెంట్ సందర్భంగా ఆటగాళ్లను ఉత్సాహపరుస్తూ క్రీడల ప్రాముఖ్యతపై ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా జాలిగం రాకేష్ మాట్లాడుతూ, క్రికెట్ కేవలం ఆట మాత్రమే కాకుండా యువతలో క్రమశిక్షణ, ఐక్యత, సహనం, నాయకత్వ లక్షణాలను పెంపొందించే వేదిక అని పేర్కొన్నారు. క్రీడలు యువతను శారీరకంగా, మానసికంగా దృఢంగా తీర్చిదిద్దడంతో పాటు పోటీ తత్వాన్ని పెంచుతాయని తెలిపారు. టోర్నమెంట్‌ను విజయవంతంగా నిర్వహించిన ప్రవీణ్, పండు, కిరణ్, సంతోష్, యూసఫ్‌లను ప్రత్యేకంగా అభినందించిన ఆయన, ఇలాంటి క్రీడా కార్యక్రమాలు యువతను మంచి మార్గంలో నడిపిస్తూ సమాజ అభివృద్ధికి దోహదపడతాయని అన్నారు.

పేదలకు వైద్యసేవలు అందించేందుకు యువత ముందుకు రావాలి : ఎమ్మెల్యే శ్రీగణేష్

అన్నా నగర్‌లో ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే శ్రీగణేష్

కంటోన్మెంట్,మే 25 ప్రభాతవార్త: పేద ప్రజలను, రోగులను హక్కున చేర్చుకొని పలు సేవా కార్యక్రమాలు నిర్వహించేందుకు స్వచ్ఛంద సంస్థలు, విద్యావంతులు, నాయకులు ముందుకు రావాలని కంటోన్మెంట్ ఎమ్మెల్యే ఎన్.శ్రీగణేష్ తెలిపారు. 2వ వార్డుకు చెందిన జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జి.స్యామన్‌రాజు ఆధ్వర్యంలో సోమవారం అన్నా నగర్‌లో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. మానవ సేవే మా ధ్యేయం అనే నినాదంతో కొన్ని సంవత్సరాల నుంచి ఎస్.జి.ఎఫ్.సంస్థను ఏర్పాటు చేసిన కంటోన్మెంట్‌లో అనేక కార్యక్రమాలు చేపట్టామన్నారు. అదే విధంగా ఆర్థికంగా నిలదొక్కుకున్న వారు పలుసేవా కార్యక్రమాలు చేపట్టేందుకు ముందుకు రావాలన్నారు. ఈ సందర్భంగా వైద్య పరీక్షలు చేయించుకున్న రోగులకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు.

కార్ఖానలో . . . 3వ వార్డు కార్ఖానలోని వివిధ బస్తీలలో ఎమ్మెల్యే శ్రీగణేష్ పర్యటించి నప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్నారు. తన దృష్టికి వచ్చిన సమస్యలను త్వరిత గతిన పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు.

బిఆర్ఎస్‌ను మరింత పటిష్ఠం చేయాలి : ఎమ్మెల్యే తలసాని


ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్‌తో సమావేశమైన కంటోన్మెంట్ ఇన్‌ఛార్జి క్రిషాంక్, మాజీ బోర్డు మెంబర్లు

కంటోన్మెంట్,మే 25 ప్రభాతవార్త: బిఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులు సమన్వయంతో వ్యవహరిస్తూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీని మరింత బలోపేతం చేయాలని మాజీ మంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ సూచించారు. సోమవారం వెస్ట్ మారేడ్‌పల్లిలోని తలసాని క్యాంప్ కార్యాలయంలో కంటోన్మెంట్ బిఆర్ఎస్ ఇన్‌ఛార్జి మన్నెక్రిషాంక్, ముఖ్య నేతలతో తలసానిని కలిసి పార్టీ వ్యవహారాలపై చర్చించారు. ఈ నెల 31న కంటోన్మెంట్ నియోజకవర్గ సమావేశానికి పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో హాజరు కావాలని సూచించారు. వచ్చే నెల 1న నిర్వహించనున్న పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని సమన్వయంతో పనిచేసి సభ్యత్వనమోదు కార్యక్రమాన్ని బారీ ఎత్తున నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్ రెడ్డి, బోయిన్‌పల్లి మార్కెట్ మాజీ చైర్మన్ టీ.ఎన్. శ్రీనివాస్, మాజీ బోర్డు మెంబర్లు పాండు యాదవ్, అనితాప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ రాష్ట్ర మున్నూరుకాపు కార్పొరేషన్ వైస్ చైర్మన్‌గా నియమితులైన గౌలిపురా శ్రీరాంనగర్‌కాలనీ నివాసి అల్లం భాస్కర్ సోమవారం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. సీఎంను శాలువా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. తనకు అప్పగించిన బాధ్యతను సక్రమంగా నిర్వహించి ప్రభుత్వానికి, పార్టీకి మంచి పేరు తీసుకువస్తానని సీఎంకు హామి ఇచ్చారు.
- చాంద్రాయణగుట్ట, మే 25, ప్రభాతవార్త

గోవధ నిషేద చట్టాన్ని పటిష్ఠంగా అమలు చేయాలి : మహేష్ అగర్వాల్

సమావేశంలో మాట్లాడుతున్న మహేష్ అగర్వాల్. చిత్రంలో జస్మత్ పటేల్, రిదేష్ జాగీర్దార్, కమలేష్ మహరాజ్

సైఫాబాద్, మే 25 ప్రభాతవార్త: రాబోయే బక్రీద్ పండుగ సందర్భంగా హైదరాబాద్ నగరంతోపాటు చుట్టు ప్రక్కల ప్రాంతాలలో గోవధ నిషేదం, జంతువుల సంరక్షణ చట్టం అమలు జరగడం లేదని, ఉల్లంఘన జరుగుతున్నదని, సుమారు 35 వేల గోవులు, పశువులు ఈ ప్రాంతాల్లో ఉన్నాయని తెలంగాణ గోశాల ఫెడరేషన్ అధ్యక్షుడు మహేష్ అగర్వాల్, లవ్ ఫర్ కౌ ట్రస్టీలు జస్మత్ పటేల్, రిదేష్ జాగీర్దార్, శ్రీఅమోధ్య రామ ఛారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన్ స్వామి కమలేష్ మహరాజ్ ఆరోపించారు. సోమవారం ఎన్ఎస్ఎస్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ పోలీసులు తక్షణమే గోవులను, పశువులను గుర్తించి గోశాలలకు అప్పగించాలని డిమాండ్ చేశారు. చెక్ పోస్టుల వద్ద పోలీసులు కాపలా కాస్తున్నప్పటికి వేలాది గోవులు, పశువులు హైదరాబాద్ నగరం లోపలికి ఏలా వచ్చాయని ప్రశ్నించారు. పోలీసులు లంచాలకు మరిగి చెక్‌పోస్టుల వద్ద గోవులు, పశువులను వదిలివేస్తున్నారని, అందువల్లనే వేలాది గోవులు, పశువులు నగరంలోకి రాగలిగినాయని ఆరోపించారు. రాజధాని నగరంలో యదేచ్ఛగా అక్రమంగా పశువుల రవాణా, స్మగ్లింగ్, అనధికారికంగా వదిలివేయడం జరుగుతున్నదన్నారు. కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపి నాయకులు తమ అవసరాలకు గోవులను వినియోగించుకుంటున్నారని, అవి ఆపదంలో ఉంటే పట్టించుకోవడం లేదని, చట్టాలను అమలుకు కృషి చేయడం లేదని వారు ఆరోపించారు. ఇప్పటికైనా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, హోం శాఖ మంత్రి, పోలీస్ యంత్రాంగం తక్షణమే స్పందించి హైదరాబాద్‌లోని అన్ని అక్రమ స్లాటర్ హౌసులు, పశువుల వ్యాపార కేంద్రాలను మూసివేయాలని, సున్నీతమైన ప్రాంతాల్లో 24 గంటలు నిఘా కోసం తగినంత పోలీసు బలగాలను మోహరింపజేయాలని, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని, జంతువుల ఆరోగ్య ధృవీకరణ పత్రాల పరిశీలన కోసం పశుసంవర్ధన శాఖతో సమన్వయం చేసుకోవాలని డిమాండ్ చేశారు. గోమాతపై జరుగుతున్న అక్రమ హింసను, వధను చూస్తూ తాము మౌనంగా ఉండబోమని, ధర్మాన్ని, చట్టాన్ని కాపాడాలని శాంతియుతంగా నిరసనలు చేపడతామని, అప్పటికి ప్రభుత్వం స్పందించకపోతే పోరాటాలను ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు.

పురస్కారాలు బాధ్యతను పెంచుతాయి : డా. నందిని సిధారెడ్డి

సభలో ప్రసంగిస్తున్న డా. నందిని సిధారెడ్డి, నరసింహారెడ్డి, యాకూబ్, విజయేందర్‌రావు, గోవర్ధన్‌రాజు తదితర అతిథులు

రవీంద్రభారతి, మే 25 ప్రభాతవార్త : సాహిత్య రంగంలో పురస్కారాలు గొప్ప ప్రభావం చూపెడతాయని, లక్ష్యం, బాధ్యతను ఎంతగానో పెంచుతాయని కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కార గ్రహీత, తెలంగాణ సాహిత్య అకాడమీ తొలి అధ్యక్షుడు డా. నందిని సిధారెడ్డి అన్నారు. పి.సునీతారావు స్మరణలో విజయేందర్‌రావు తన ఫౌండేషన్ ద్వారా ప్రముఖ సాహితీవేత్తలకు ప్రతీయేటా పురస్కారాలు అందజేయడం హర్షదాయకం, స్ఫూర్తిదాయకమని ప్రశంసించారు. రవీంద్రభారతిలోని సమావేశ మందిరంలో తెలంగాణ ప్రభుత్వ భాషా సాంస్కృతికశాఖ సంచాలకుడు డా. ఏనుగు నరసింహారెడ్డి సభాధ్యక్షతన జరిగిన సునీతారావు 5వ వార్షికోత్సవ సాహిత్య పురస్కార సభకు ముఖ్య అతిథిగా విచ్చేసి డా. నందిని సిధారెడ్డి విశిష్ట అతిథులు డా. యాకూబ్, డా. ఎస్.రఘు, ఎ.లక్ష్మీపతి, పి.శ్రీనివాసరావు, బివిఎన్.స్వామి, డా. వి.శ్రీధర్, డి.వీణావాణి, ఫౌండేషన్ ఛైర్మన్ పి.విజయేందర్‌రావు, పురస్కార కమిటీ కన్వీనర్ డా. కె.గోవర్ధన్‌రాజు తదితరులతో కలిసి వివిధ ప్రక్రియల్లో ప్రముఖ సాహితీవేత్తలు డా. బాణాల శ్రీనివాసరావు, జి.ఉమామహేశ్వర్, స్వర్ణ కిలారి, బందారి రాజకుమార్‌లకు పీచర సునీతారావు ఐదవ వార్షిక సాహిత్య పురస్కారాలు–2026లను ప్రదానంచేసి శుభాభినందనలు తెలిపారు. గ్రహీతలకు పురస్కారంతోపాటు ఒక్కొక్కరికి 15వేల రూపాయల నగదు, ప్రశంసాపత్రం, శాలువాతో ఘనంగా సత్కరించారు. చివరిగా పురస్కార గ్రహీతలు తమ స్పందనను తెలిపారు.

ప్రజావాణిలో వినతులు స్వీకరించిన డిప్యూటీ కమిషనర్ లావణ్య


వినతులు స్వీకరిస్తున్న డిప్యూటీ కమిషనర్ లావణ్య

కొంపల్లి, మే 25, ప్రభాతవార్త

కొంపల్లి సర్కిల్–56 కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ డి. లావణ్య ప్రజల నుండి వినతిపత్రాలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మొత్తం మూడు వినతులు అందినట్లు అధికారులు తెలిపారు. ఐడీఏ జీడిమెట్ల 292వ డివిజన్ పరిధిలోని ఎస్.ఆర్. నాయక్ నగర్‌లో ఆమోదిత లేఅవుట్ ప్రకారం పార్క్ స్థలంలో జరుగుతున్న అక్రమ నిర్మాణంపై స్థానికులు ఫిర్యాదు చేశారు. అలాగే ప్రజా ఉపయోగానికి కేటాయించిన 80 అడుగుల లేఅవుట్ రోడ్డుపై అనధికారికంగా నిర్మించిన గెజిబో, షెడ్‌ను తొలగించి సంబంధిత పరిపాలనా సహకారంపై విచారణ జరపాలని మరో వినతి అందజేశారు. సూరారం కాలనీ 292వ డివిజన్ పరిధిలోని వి.డి.ఆర్ వీధుల్లో కొత్త రోడ్ల నిర్మాణం చేపట్టాలని మరో ఫిర్యాదుదారు కోరారు. ప్రజల నుంచి స్వీకరించిన వినతులను సంబంధిత శాఖ అధికారులకు పంపిస్తూ త్వరితగతిన పరిష్కారం చూపాలని డిప్యూటీ కమిషనర్ ఆదేశించారు. ప్రజల సమస్యలను ప్రాధాన్యంగా తీసుకుని నిర్ణీత కాలవ్యవధిలో పరిష్కరించేందుకు చర్యలు చేపడతామని అధికారులు హామీ ఇచ్చారు.

అర్హులైన లబ్ధిదారులకు డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్లు ఇవ్వాలి : బిజెపి


మారేడ్‌పల్లి తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న అడ్డగుట్ట బిజెపి నేతలు గాజుల సౌందర్య, శివప్రసాద్ తదితరులు

అడ్డగుట్ట,మే 25 ప్రభాతవార్త:

నగర శివారు ప్రాంతాల్లో నిర్మించిన డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లను ఇండ్లను రాజకీయ నాయకుల ఒత్తిళ్లకు లొంగకుండా అర్హులైన లబ్ధిదారులకే కేటాయించాలని, ఆసరా పింఛన్ల కోసం దరఖాస్తు చేసుకున్న వారికి తక్షణమే పింఛన్లు మంజూరు చేయాలని కోరుతూ సోమవారం అడ్డగుట్ట డివిజన్ బిజెపి అధ్యక్షురాలు గాజుల సౌందర్య ఆధ్వర్యంలో సోమవారం మారేడ్‌పల్లి తహశీల్దార్ అసదుల్లాఖాన్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి ప్రధాన కార్యదర్శి శివప్రసాద్, నాయకులు కళావతి, శివలింగం, సాయిబాబా, గంగారామ్, హంసరాజ్, రాజశేఖర్, గెల్లు ఉదయ్ యాదవ్, రాజేశ్, శ్రీధర్, బాను తదితరులు పాల్గొన్నారు.

అడ్డగుట్టలో తహశీల్ కార్యాలయ భవనం నిర్మించాలి న-అజయ్ బాబు

అడ్డగుట్ట,మే 25 ప్రభాతవార్త:

అడ్డగుట్టలో 50 పడకల ఆసుపత్రి నిర్మాణం కోసం కేటాయించిన స్థలంలో మారేడ్‌పల్లి తహశీల్ కార్యాలయం భవనం నిర్మించాలని కోరుతూ అడ్డగుట్ట సమగ్రాభివృద్ధి, ప్రజా సంక్షేమ సంఘం కమిటీ అధ్యక్షులు ఎం.అజయ్ బాబు, కార్యదర్శి జయప్రకాశ్‌లు సోమవారం హైదరాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని ప్రజా వాణిలో వినతిపత్రం అందజేశారు.

కెటిఆర్ సభకు బిఆర్ఎస్ నేతలు

యూసుఫ్‌గూడ మే 24 ప్రభాతవార్త :

బీఆర్ఎస్ పార్టీకి నాయకులతో పాటు కార్యకర్తలు కష్టకాలంలో వెన్నంటి ఉన్నారని అల్లాపూర్ మాజీ కార్పొరేటర్ సబీహా గౌసుద్దీన్ అన్నారు. నియోజకవర్గంలోని ఎన్‌కేఎన్ గార్డెన్‌లో సోమవారం నియోజకవర్గం శాసనసభ్యుడు మాదవరం కృష్ణారావు ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల వస్తృస్థాయి సమావేశం నిర్వహించారు. అల్లాపూర్ డివిజన్ పరిధి నుంచి మాజీ కార్పొరేటర్ సబీహా గౌసుద్దీన్ ఆధ్వర్యంలో గాయిత్రి నగర్‌లోని పార్టీ కార్యాలయం నుంచి ప్రతి బస్తీకి చెందిన కార్యకర్తలు నాయకులతో కలిసి డివిజన్ నుంచి సమావేశానికి భారీ ఎత్తున తరలి వెళ్లారు. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కార్యకర్తలను ఉద్దేశించి రాబోయే రోజుల్లో తప్పకుండా బీఆర్ఎస్ పార్టీ మళ్లీ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. అంతే కాకుండా నియోజకవర్గంలోని కార్పొరేటర్లు, కార్యకర్తలను ప్రత్యేకంగా అభినందించారు. ఎంతో మంది పార్టీ వీడి వెళ్లిపోయినప్పటికి కష్టకాలంలో కూడా నియోజకవర్గం కార్పొరేటర్లు పార్టీలోనే నిలబడి పనిచేస్తున్నారని ప్రశంసించారు. కార్యక్రమంలో నియోజకవర్గం అధ్యక్షులు మహ్మద్ గౌసుద్దీన్, నాగుల సత్యం, బొల్లు శ్రీనివాసరావు, మధుసుదన్, ఆవుల సంజీవ, రాజు చారి, రవీందర్‌రెడ్డి నాయకులు, కార్యకర్తలు తరలివెళ్లారు.

సభ్యత్వ నమోదులో నంబర్‌వన్‌గా నిలిచేలా కృషి : విష్ణువర్ధన్ రెడ్డి

వెంగళ్‌రావునగరన బీఆర్ఎస్ కార్యకర్తల విస్తృస్థాయి సమావేశంలో పాల్గొన్న నియోజకవర్గం బీఆర్ఎస్ ఇంచార్జ్ పి.విష్ణువర్ధన్‌రెడ్డి.

యూసుఫ్‌గూడ మే 24 ప్రభాతవార్త :

బీఆర్ఎస్ పార్టీ జుబ్లీహిల్స్ నియోజకవర్గంలో మరింత బలోపేతం చేసేందుకు నాయకులు కార్యకర్తలు శక్తివంచన లేకుండా పనిచేయాలని జుబ్లీహిల్స్ మాజీ శాసనసభ్యులు నియోజకవర్గం బీఆర్ఎస్ ఇంచార్జ్ పి.విష్ణువర్ధన్‌రెడ్డి అన్నారు. సోమవారం నియోజకవర్గం పరిధిలోని వెంగళ్‌రావునగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ దేదిప్యా విజయ్‌కుమార్ ఆధ్వర్యంలో డివిజన్ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గం కార్యకర్తల విస్తృస్థాయి సమావేశం జరిగింది. దీనికి ముఖ్యఅతిథిగా పివీఆర్ పాల్గొన్నారు. అన్ని డివిజన్లకు చెందిన నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. రాబోయే రోజుల్లో పార్టీ ఎజెండాలు స్పెషల్ ఇంటెన్సీవ్ రివిజన్(ఎస్ఐఆర్) గురించి. పార్టీ సభ్యత్వ నమోదు గురించి వివరించారు. అదేవిధంగా తొందర్లోనే బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కేటీఆర్ జుబ్లీహిల్స్ నియోజకవర్గానికి భారీ బహిరంగ సభకు విచ్చేయనున్నారని పేర్కొన్నారు. ప్రతి కార్యకర్త పూర్తిస్థాయి నుంచి సభ్యత్వ నమోదులో చురుకుగా పాల్గొని అత్యధిక నమోదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సోహేల్, కబీర్, సంజయ్‌నగర్ బస్తీ అధ్యక్షులు ఎమ్ తిరుపతి, ఇందిరానగర్ రెడ్డి, అరుణ్, సురేందర్ యాదవ్, సుశీల్, అర్జున్, లియాకత్ అలీ, వినోద్‌కుమార్ గౌడ్, బషీర్, గని తదితరులు పాల్గొన్నారు.

సంచార జాతులకు డిఎన్‌టి సర్టిఫికెట్ల ఉత్తర్వులు వెంటనే జారీ చేయాలి

బిసి సంక్షేమ శాఖ ప్రభుత్వ సలహాదారు విహెచ్ ను కలిసి వినతిపత్రాన్ని సమర్పిస్తున్న బీజేపీ నేతలు

హైదరాబాద్ మే 25 (ప్రభాతవార్త) : రాష్ట్రంలోని సంచార జాతులకు డిఎన్‌టి (డీనోటిఫైడ్ నోమాడిక్ ట్రైబ్స్) కుల ధృవీకరణ పత్రాలు జారీ చేసేలా ప్రభుత్వం తక్షణమే జీవో విడుదల చేయాలని బీజేపీ ఓబీసీ మోర్చా నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం రాష్ట్ర ఓబీసీ మోర్చా అధ్యక్షులు గంధమల్ల ఆనంద్ గౌడ్ ఆధ్వర్యంలో మోర్చా డిఎన్‌టి సెల్ ప్రతినిధులు.. తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ ప్రభుత్వ సలహాదారులు వి. హనుమంతరావును ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సంచార జాతుల సమస్యలపై చర్చించి, వారికి త్వరగా సర్టిఫికెట్లు అందేలా చూడాలని కోరుతూ ఒక వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా గంధమల్ల ఆనంద్ గౌడ్ మాట్లాడుతూ.. గత మే 4వ తేదీన జరిగిన రాష్ట్ర కేబినెట్ సమావేశంలో సంచార జాతులకు డిఎన్‌టి కుల ధృవీకరణ పత్రాలు జారీ చేయాలని తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామన్నారు. అయితే, ఈ నిర్ణయం క్షేత్రస్థాయిలో అమలు కావాలంటే ప్రభుత్వం వెంటనే అధికారిక ఉత్తర్వులు (జీవో) జారీ చేయాల్సి ఉందన్నారు. డిఎన్‌టి సర్టిఫికెట్ల జారీ వల్ల సంచార జాతుల ప్రజలకు కేంద్ర ప్రభుత్వం అందించే వివిధ సంక్షేమ పథకాలు నేరుగా అందుతాయని ఆయన పేర్కొన్నారు. అంతేకాకుండా, దేశంలోని ప్రముఖ కేంద్రీయ విశ్వవిద్యాలయాలు, ఉన్నత విద్యా సంస్థల్లో లభించే ప్రత్యేక రిజర్వేషన్ల ద్వారా ఈ వర్గాల విద్యార్థులకు ఉన్నత విద్యావకాశాలు మరింత మెరుగుపడతాయని వివరించారు. ఈ వినతిపత్రం సమర్పించిన వారిలో బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి ప్యారసాని వెంకటేష్, డిఎన్‌టి సెల్ కన్వీనర్ చెవ్వ చిత్తరంజన్, ఇంచార్జి కుమార్ మహేంద్ర, ఆఫీస్ కార్యదర్శి రామన్ సింగ్, కోసెక్రటరీ ప్రభు పూజారి, అధికార ప్రతినిధి రాంపురమ్ శ్రీనివాస్ తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

30న ఉద్యమకారుల గుర్తింపు కమిటీతో చర్చా గోష్టి

వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న మోతె శోభన్‌రెడ్డి, డా.సత్యనారాయణగుప్తా తదితరులు

సైఫాబాద్, మే 25 ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారుల కోసం కమిటీ వేసిన నేపధ్యంలో గుర్తింపు కమిటీ ప్రతినిధులతో ఈ నెల 30న బాగ్‌లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో 'ఉద్యమకారుల గుర్తింపు–సంక్షేమం'పై చర్చా గోష్టి నిర్వహిస్తున్నామని తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం తెలిపింది. ఈ మేరకు ప్రభుత్వం నియమించిన ఉద్యమకారుల కమిటీ సభ్యుడు మోతె శోభన్‌రెడ్డి, సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డా.కాచం సత్యనారాయణగుప్తా తదితరులు సోమవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఈ చర్చా గోష్టికి సంబంధించిన వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. శోభన్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారులకు న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. అన్ని తెలంగాణ సంఘాల సూచనలు, సలహాలను తీసుకుని ప్రతి ఒక్కరికి న్యాయం జరిగేలా చూస్తానని చెప్పారు. తెలంగాణ ఉద్యమకారులు మెట్టు సూర్యప్రకాశ్, ఆర్.వి.మహేందర్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంతో సంబంధం లేని కె.కె.కేశవరావు ప్రభుత్వం వేసిన కమిటీలో ఉన్నారని, వెంటనే ఆయన్ని తొలగించాలని డిమాండ్ చేశారు. సత్యనారాయణగుప్తా మాట్లాడుతూ 30వ తేదీ ఉదయం నుంచి సాయంత్రం 5 వరకు చర్చా గోష్టి కార్యక్రమం కొనసాగుతుందని, ఇందులో అందరూ సలహాలు, సూచనలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

చిలుకు స్వామిని సత్కరించిన రైల్వే మజ్దూర్ యూనియన్ నేతలు

కంటోన్మెంట్,మే 25 ప్రభాతవార్త: దక్షిణ మధ్య రైల్వేలో ట్రాక్‌మెన్‌గా పనిచేస్తూ సీసీఎస్ సొసైటీ అధ్యక్షులుగా పనిచేస్తున్న రైల్వేఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం శ్రమిస్తున్న కాంమ్రేడ్ డాక్టర్ చిలుకు స్వామి సేవలను గుర్తించి రాష్ట్ర ప్రభుత్వం చిలుకు స్వామికి శ్రమ శక్తి అవార్డును ప్రధానం చేసినందుకు సోమవారం దక్షిణ మధ్య రైల్వే మజ్దూర్ యూనియన్ ప్రధాన కార్యదర్శి సి.హెచ్.శంకర్‌రావ్, అధ్యక్షులు కె.శ్రీనివాస్, డివిజనల్ కార్యదర్శి పి.రవిందర్‌లతో పాటు మజ్దూర్ యూనియన్ నేతలు చిలుకు స్వామిని పూలమాలలతో ఘనంగా సత్కరించారు.

ఆర్టీసీ రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

కంటోన్మెంట్ డిపో ముందు ఆందోళన చేస్తున్న ఉద్యోగులు

కంటోన్మెంట్,మే 25 ప్రభాతవార్త: ఆర్టీసీలో పనిచేసి పదవీ విరమణ పొందిన ఉద్యోగులకు రావాల్సిన పెండింగ్ బకాయిలను తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేస్తూ సోమవారం ఆర్టీసీ కంటోన్మెంట్ డిపో ముందు ధర్నా నిర్వహించారు. 2017 నుంచి 2024 వరకు రావాల్సిన బకాయిలను తక్షణమే చెల్లించాలన్నారు. అదే విధంగా రిటైర్డ్ ఉద్యోగులకు తార్నాక ఆసుపత్రిలో మెడికల్ సౌకర్యాలు కల్పించాలని, సూపర్ లగ్జరీ బస్సుల్లో ప్రయాణం చేసేందుకు అనుమతి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కంటోన్మెంట్ డిపోకు చెందిన రిటైర్డ్ ఉద్యోగుల సంఘం నేతలు కిషోర్ కుమార్, దుర్గయ్య, పిసీ.మౌలి, కె.ఎం.ఎస్.రెడ్డి, సాంబశివరావ్, ఉషారాణి, డి.కె.సుజాత తదితరులు పాల్గొన్నారు.

దేవాలయాల పరిరక్షణ కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోంది : బండి రమేష్

కెపిహెచ్‌బి కాలనీ, మే 25, ప్రభాతవార్త

కాంగ్రెస్ ప్రభుత్వం దేవాలయాల పరిరక్షణ కోసమే నిరంతరం పనిచేస్తుందని తెలంగాణ కమ్మ కార్పొరేషన్ చైర్మన్, టీపీసీసీ ఉపాధ్యక్షులు కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ పేర్కొన్నారు. కూకట్‌పల్లి నియోజకవర్గంలోని మూసాపేట్ లక్ష్మికళ సినిమా హాల్ సమీపంలో ఉన్న శ్రీశ్రీశ్రీ నల్ల పోచమ్మ అమ్మవారి ఆలయంలో నూతన ఆలయ కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన ఆలయ కమిటీ చైర్మన్‌గా రాచమల్ల బిక్షపతి గౌడ్, కమిటీ సభ్యులుగా కావాలి పాండు, ఎం. రమేష్, మెట్టు వినోద్, పి. నర్సింగ్ రావు, నోముల బాబురావులు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ బీ బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, ఏ బ్లాక్ అధ్యక్షులు పటోళ్ల నాగిరెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు లక్ష్మయ్య, గొట్టిముక్కల వెంకటేశ్వర్ రావు, గాలి బాలాజీ, కోపిశెట్టి దినేష్ కుమార్, గంధం రాజు, నియోజకవర్గ ఓబీసీ అధ్యక్షులు తూము సంతోష్, రాచమల్ల శేఖర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

వరుస చోరీలతో భయాందోళనలో వైష్ణవి నగర్ వాసులు

చోరీకి గురైన హుండీ

జీడిమెట్ల, మే 25, ప్రభాతవార్త

నగరంలో రోజురోజుకు పెరుగుతున్న చోరీల ఘటనలు ప్రజల్లో ఆందోళన కలిగిస్తున్నాయి. కుత్బుల్లాపూర్ పరిధిలోని సూరారం వైష్ణవి నగర్‌లో వరుసగా జరుగుతున్న దొంగతనాలతో కాలనీ వాసులు భయభ్రాంతులకు గురవుతున్నారు. మూడు రోజులుగా వరుస ఘటనలు చోటుచేసుకుంటున్నప్పటికీ పోలీసులు తగిన చర్యలు తీసుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇటీవల అపార్ట్‌మెంట్‌లలో పార్క్ చేసిన సైకిళ్లు వరుసగా రెండు రోజులుగా దొంగిలించబడినట్లు స్థానికులు తెలిపారు. ఇదే సమయంలో దొంగలు ఏకంగా శ్రీ లక్ష్మీ గణపతి ఆలయానికే కన్నం వేయడం కలకలం రేపింది. వైష్ణవి నగర్‌లోని శ్రీ లక్ష్మీ గణపతి ఆలయంలో హుండీని దొంగిలించిన దుండగులు దానిని సమీపంలోని అడవి ప్రాంతానికి తీసుకెళ్లి పగులగొట్టి అందులోని నగదుతో పరారైనట్లు సమాచారం. హుండీలో సుమారు రూ.25 వేల వరకు నగదు ఉన్నట్లు ఆలయ అర్చకులు, కాలనీ వాసులు వెల్లడించారు. గతంలో కాలనీలో పోలీసులు తరచూ పెట్రోలింగ్ నిర్వహించేవారని, ప్రస్తుతం పెట్రోలింగ్ నామ మాత్రంగా మారిందని స్థానికులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. వరుస చోరీల నేపథ్యంలో రాత్రి వేళల్లో పోలీసు నిఘా పెంచి దొంగలను త్వరగా పట్టుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

ఆర్టీసీ రిటైర్డ్ ఉద్యోగుల బకాయిలు చెల్లించాలి : బి.డి.రావ్

కంటోన్మెంట్,మే 25 ప్రభాతవార్త: ఆర్టీసీలో పనిచేసిన రిటైర్డ్ ఉద్యోగులకు రావాల్సిన బకాయిలను తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేస్తూ సోమవారం రాణిగంజ్ డిపో వద్ద రిటైర్డ్ ఉద్యోలు ధర్నా నిర్వహించి డిఎం శ్రీధర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగుల సంఘం నేతలు బి.డి.రావ్, సి.జంగయ్య, పి.ఆర్.రెడ్డి, జి.ఆర్.రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వార్త VAARTHA CLASSIFIEDS

CHANGE OF NAME

★ I, Takur Yamuna, W/O Rajsingh, R/o Hyderabad, have changed my name to Bamara Yagmini. Henceforth, I shall be known as Bamara Yagmini for all purposes.
(Ro.No.068776)

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

తెలంగాణ ప్రభుత్వం
హైదరాబాద్ మహానగర పాలక సంస్థ GHMC
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండర్ ప్రకటన

టెండర్ ప్రకటన నం. 07/EEC-15/ADB/GHMC/టెండర్స్/2026-27, తేది: 25.05.2026. 1 పనులకు ప్రచురణ. GHMC, ఆదిబట్ల సర్కిల్-15, GHMC, ఆదిబట్ల సర్కిల్-16, వార్డ్ నం.53, తొర్రూర్, ఇన్నాపూర్ వద్ద వినాయకనగర్ రోడ్ నం.2 నుండి భాస్కర్ రెడ్డి (H) మారాస్ (H) వెనుకవైపు నందుకు UGD వేయుట. https://tender.telangana.gov.in/login.html వద్ద యొక్క లాగింగ్ ద్వారా వివరాలు చూడవచ్చును. ఈవెంట్స్ వివరాలు ఈ క్రింది విధంగా: ప్రారంభ తేదీ & సమయం: 1 పనులకు మాత్రమే: 26.05.2026 మ.03.00 గం. డౌన్‌లోడ్ ముగింపు తేదీ & సమయం: 01.06.2026 మ.03.30 గం. వద్ద. బిడ్స్ స్వీకరణకు చివరి తేదీ & సమయం: 01.06.2026 మ.03.30 గం. బిడ్ తెరచు తేదీ & సమయం: 01.06.2026 మ.03.30 గం. సంబంధిత అధికారి చిరునామా: శ్రీ కె. శ్రీనివాస్, EE, ఆదిబట్ల, సర్కిల్-15, శంషాబాద్ జోన్, GHMC, హైదరాబాద్. తదుపరి వివరాలు, ఇ-ప్రొక్యూర్‌మెంట్ https://tender.telangana.gov.in/login.html వద్ద చూడవచ్చును.
సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఆదిబట్ల సర్కిల్-15, GHMC
DIPR.No.2994-PP/CL/Advt/1/2026-27, తేది: 25.05.2026

TO WHOMSOEVER IT MAY CONCERN

It is hereby informed that the original property document, namely Sale Deed bearing Document No. 3318/1968, registered at the Sub-Registrar Office, Hyderabad, Telangana, has been lost on 07.05.2026 while travelling between Vayupuri Colony and Neredmet Cross Road, Secunderabad, Medchal-Malkajgiri District.
The General Public is hereby cautioned not to deal with or rely upon the said missing document for any purpose. Any person acting on the basis of the said document shall do so at his/her own risk, and our client shall not be responsible for any consequences arising therefrom. If the said document is found, kindly contact the undersigned immediately.

Bhaskar Muthyala
ADVOCATE
M/s. ADSUM LAW FIRM LLP
104, 1st Floor, Priyanka Residency, Kapra, Sainikpuri, Hyderabad, Telangana.
M - 8978681100

IN THE COURT OF THE HON'BLE DISTRICT JUDGE: R.R.DISTRICT : AT : L.B.NAGAR
I.A.No.2175 of 2025 in A.S.SR.No.6838 of 2025

Between:
Smt. Duvva Sulochana & others ..Petitioners/Appellants
And
Sama Sridhar Reddy & others ..Respondents/Respondents

To,
R-1. Sama Sridhar Reddy, S/o. Ram Reddy, R/o. H.No.4-5-62, Hayathnagar, Hyderabad.
R-2. Bhoga Nagesh, S/o. B.Balana rsaiah, R/o. H.No.2-3-493, Turabnagar, Baghamberpet, Hyderabad
R-3. Potta Yadaiah Goud, S/o. Late P. Yellaiah, R/o. Plot No. 129, Road No.8, Venkateswara Colony Saroornagar, Hyderabad
R-5. Bhoga Sreenivas, S/o. B. Bala Narsaiah, R/o.H.No.405, Defence Colony, Hayathnagar Village, Hayathnagar Mandal, R.R.District
R-6. Smt. Adapa Swapna, D/o. Adapa Anand @ Bhoga Swapna, R/o.H.No.405, Defence Colony, Hayathnagar Village, Hayathnagar Mandal, R.R.District
R-7. Katta Krishna Reddy, S/o. K.Narayan Reddy, R/o. H.No.23-6-1012/2, Kishan Prasad Lane, Sha-Ali-Banda, Hyderabad
R-8. Afsar Fathima, W/o. Mohd. Khaled Ahmed, R/o. H.No.2-2-1109/59, Baghamberpet, Hyderabad

Take notice that the above named petitioners/ appellants filed the above I.A. against you seeking Section 5 of Limitation Act. The said I.A. is posted to 16-06-2026 for your appearance. Hence you are hereby directed to appear either in person or through an advocate on the said date i.e., 16-06-2026 at 10:30 A.M. before the above court, failing which the matter will be decided basing on the documents available on record.

//BY ORDER OF THE COURT//
A.H.CHAKRAVARTHY, Advocate
H.No.19/A, Sai Kuteer, Santoshnagar Colony, Saidabad, Hyderabad - 59

స్నేహపురి కాలనీ నూతన కార్యవర్గం ఎన్నిక

కాలనీ నూతన కార్యవర్గం సభ్యులు

ఎల్.బి.నగర్, మే 25 ప్రభాతవార్త: కొత్తపేట డివిజన్ స్నేహపురికాలనీ సంక్షేమ సంఘం సర్వసభ్య సమావేశం రామకృష్ణ అధ్యక్షతన ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా పిచ్చిరెడ్డి సుధాకర్‌రెడ్డి ఎన్నికల అధికారులుగా వ్యవహరించగా నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా అనంతుల లక్ష్మారెడ్డి, ఉపాధ్యక్షులుగా డి.వి.రామారావు, కళ్యాణి, కార్యదర్శిగా దశరథరెడ్డి, కోశాధికారిగా డాక్టర్ కె.వీరనంది, సంయుక్త కార్యదర్శులుగా కె.మురళీమోహన్‌రెడ్డి, ఆర్.యాదగిరిరావు, ఎన్.జనార్దన్‌రెడ్డి, ఎస్.శ్యాంసుందర్‌బాబు, పదిమంది కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. అంతకుముందు కార్యదర్శి, కోశాధికారి పూర్తి రిపోర్టును కార్యవర్గానికి సమర్పించారు. దశాబ్దాలుగా కాలనీ అధ్యక్షులుగా ఉన్న అనంతుల సురేందర్‌రెడ్డి ఇటీవలే మరణించగా నూతన కార్యవర్గం ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.

ఘనంగా శ్రీసాయితులసి భవన్ వార్షికోత్సవం

కళాకారులను సన్మానిస్తున్న చకిలం రమణయ్య

ఎల్.బి.నగర్, మే 25 ప్రభాతవార్త: శ్రీసాయిఅన్నపూర్ణ ఆర్యవైశ్య నిత్యఅన్నదాన సత్రం, శ్రీసాయితులసి భవన్ 15వ సర్వసభ్య సమావేశం 4వ వార్షిక వేడుకలు కర్మాన్ ఘాటులోని శ్రీలక్ష్మీ కన్వెన్షన్‌లో ట్రస్ట్ ప్రెసిడెంట్, చైర్మన్ చకిలం రమణయ్య అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుంచి సుమారు 600 మంది ప్రతినిధులు దాతలు ధర్మకర్తలు హాజరుకాగా వేడుకలలో భాగంగా సాంస్కృతిక కార్యక్రమాలు, ఆటపాటలతో ఉల్లాసంగా కొనసాగింది. ఈ సందర్భంగా నిర్వహించిన పలు పోటీలలో పాల్గొన్న విజేతలకు, కళాకారులకు బహుమతులను ప్రధానం చేశారు. గత ఆర్థిక సంవత్సరం నివేదికను చకిలం రమణయ్య సమర్పించగా సర్వసభ్య సమావేశంలో ఏకగ్రీవంగా ఆమోదం లభించింది. కాగా శ్రీశైలం మహాపుణ్యక్షేత్రంలో ప్రభుత్వం, సత్రం నిర్వాహకుల సహకారంతో అన్నదాన సత్రం నిర్మిస్తున్నట్లు సమావేశంలో ప్రకటించారు. సత్రం నిర్మాణానికి దాతలు ముందుకు వచ్చి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. షిరిడి పుణ్యక్షేత్రంలో సాయితులసి భవన్ ద్వారా వేలాదిమందికి ఆశ్రయము కల్పించడం, అన్నప్రసాదాన్ని పంపిణీ చేయడం పట్ల చకిలం రమణయ్యను సభ్యులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు చైర్మన్ బిల్దే వెంకటేష్, పలబట్ల ఆనంద్‌బాబు, సింగిరికొండ నరసింహ, బండారు కుశలయ్య, కనకరాజు, కాసం వెంకటహరి, ఊర నరసింహగుప్తా, నంబూరి కిషోర్, కొండూరి శ్రీనివాస్, సంబు పాండయ్య, నేలమడుగుల మురళీకృష్ణ, పెద్ది శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

ఈ.ఏ.పి.సెట్ స్టేట్ ఫస్ట్ ర్యాంకర్ మల్లాడి రుషికి సన్మానం

మల్లాడి రుషిని సన్మానిస్తున్న చైర్మన్ బద్దూరి వెంకటేశ్వర్‌రెడ్డి

సైదాబాద్, మే 25 ప్రభాతవార్త: తెలంగాణ ఈ.ఏ.పి.సెట్‌లో రాష్ట్రస్థాయిలో మొదటి ర్యాంకును సాధించిన మల్లాడి రుషిని చంపాపేటలోని తెలంగాణ రెడ్డి సంఘం కేంద్ర కార్యాలయంలో తెలంగాణ రెడ్డి సంఘం అడ్‌హక్ కమిటి చైర్మన్ బద్దూరి వెంకటేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో శాలువాతో సత్కరించి ఘనంగా సన్మానించారు. రెడ్డి సంఘం తరపున రూ.1,43,000 వేల చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా చైర్మన్ బద్దూరి వెంకటేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ గత నలభై సంవత్సరాలుగా ఇంజనీరింగ్ ప్రవేశ పరీక్షలో మొదటి ర్యాంకును పురుషులే దక్కించుకుంటున్నారని, అయితే మొట్టమొదటి సారిగా చరిత్రను తిరగరాస్తూ మల్లాడి రుషి స్టేట్ ఫస్ట్ ర్యాంకును సాధించడం జరిగిందన్నారు. 160 మార్కులకు గాను 156.63 మార్కులు సాధించి మల్లాడి రుషి చరిత్ర సృష్టించడం జరిగిందన్నారు. కృషి, పట్టుదల ఉంటే ఎలాంటి లక్ష్యాన్నయినా సాధించవచ్చని రుషి నిరూపించిందన్నారు. రుషికి భవిష్యత్తులో కూడా రెడ్డి సంఘం అన్ని విధాలుగా అండగా నిలుస్తుందన్నారు. కార్యక్రమంలో రెడ్డి సంఘం ఫౌండర్ నవల్ల సత్యనారాయణరెడ్డి, బొక్క భూపాల్‌రెడ్డి, పిట్ట శ్రీని వాస్‌రెడ్డి, కొట్టం మధుసూధన్‌రెడ్డి, ప్రసాద్‌రెడ్డి, ఎలిమినేటి సుమ న్‌రెడ్డి, ఎన్నెపల్లి లింగారెడ్డి, కిరణ్ కుమార్‌రెడ్డి, ఇంద్రకరణ్‌రెడ్డి పాల్గొన్నారు.

మంచి నీటి సమస్య పరిష్కరించాలి : నవారు మల్లారెడ్డి

నవారు మల్లారెడ్డి ఆధ్వర్యంలో జలమండలి కార్యాలయంలో వినతి పత్రం సమర్పిస్తున్న అల్మాస్‌గూడ షిర్డీనగర్ కాలనీవాసులు

సరూర్‌నగర్, మే 25 ప్రభాతవార్త: మంచి నీటి సరఫరా లేక తాగు నీటి కోసం అల్లాడుతున్న జిహెచ్ఎంసి బడంగ్‌పేట్ సర్కిల్ నాదర్ గుల్ డివిజన్ పరిధిలోని అల్మాస్‌గూడ షిర్డీనగర్ కాలనీలో కొత్తగా వాటర్ పైప్‌లైన్లను ఏర్పాటు చేసి సమస్య పరిష్కరించాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ కాంగ్రెస్ నాయకుడు నవారు మల్లారెడ్డి వాటర్‌వర్క్స్ జనరల్ మేనేజర్‌ను కోరారు. సోమవారం బిఎన్‌రెడ్డినగర్‌లోని సాహెబ్‌నగర్ రిజర్వాయర్‌లోనున్న జలమండలి కార్యాలయంలో షిర్డీనగర్ కాలనీ అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్ తదితరులు మల్లారెడ్డి ఆధ్వర్యంలో ఒక వినతి పత్రం సమర్పించారు. కాలనీవాసులు మంచి నీటి సమస్య పరిష్కారానికి సంఘీభావంగా వచ్చిన మల్లారెడ్డి మాట్లాడుతూ కాలనీలోని రోడ్ నెంబర్ 5లో ఇళ్ళకు చాలా కాలంగా మంచి నీటి సరఫరా లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఈ నేపథ్యంలో కాలనీలో కొత్తగా వాటర్ పైప్‌లైన్లను ఏర్పాటు చేసి నీటి సరఫరా చేయాలని ఆయన అధికారులను కోరారు. ఈ మేరకు స్పందించిన నాదర్‌గుల్ డివిజన్ వాటర్ వర్క్స్ ఎఇ శ్రీనివాస్ పైప్‌లైన్ల ఏర్పాటు కోసం ప్రతిపాదనలు తయారు చేసి త్వరలో పనులు ప్రారంభిస్తామని హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో కాలనీ ప్రధాన కార్యదర్శి ఈశ్వర్, ఉపాధ్యక్షుడు నరేందర్, న్యూ మధురాపురి కాలనీ అధ్యక్షుడు నవీన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పాలనలో మంత్రులు చేసిన శంకుస్థాపనలకు దిక్కూమొక్కు లేదు

-మహేశ్వరం నియోజకవర్గ బిజెపి ఇంఛార్జి అందెల శ్రీరాములు యాదవ్

-రూ.32 కోట్ల పనులు ప్రారంభకాకపోవడంపై బిజెపి ఆందోళన

శ్రీధర్‌బాబు శంకుస్థాపన చేసిన శిలాఫలకాన్ని అందెల శ్రీరాములు యాదవ్ ఆధ్వర్యంలో పాలతో శుద్ధి చేస్తున్న బిజెపి నాయకులు

సరూర్‌నగర్, మే 25 ప్రభాతవార్త: కాంగ్రెస్ పాలనలో సాక్షాత్తు మంత్రులు చేసిన శంకుస్థాపనలకు సంబంధించిన అభివృద్ధి పనులకు దిక్కూమొక్కు లేని పరిస్థితి ఉందనీ పనులు ప్రారంభంకాక శిలాఫలకాలు పాలకులను వెక్కిరిస్తున్నాయని మహేశ్వరం నియోజకవర్గ బిజెపి ఇంఛార్జి, కాంటెస్టెడ్ ఎమ్మెల్యే అందెల శ్రీరాములు యాదవ్ ఎద్దేవా చేశారు. హెచ్‌ఆర్‌డిసి నిధులు రూ.32 కోట్లతో మహేశ్వరం నియోజకవర్గంలోని సుల్తాన్‌పూర్ ఆర్‌సిఐ రోడ్డు కూడలి నుండి పహాడీషరీఫ్‌లోని శ్రీశైలం హైవే బైపాస్ రహదారి వరకు బిటి రోడ్డు విస్తరణ అభివృద్ధి పనులకు రంగారెడ్డి జిల్లా ఇంఛార్జి మంత్రి, రాష్ట్ర ఐటి, శాసనసభా వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు స్థానిక మహేశ్వరం ఎమ్మెల్యే, మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి తదితరులతో కలిసి శంకుస్థాపన చేసి ఏడాదిన్నర గడిచినా ఇప్పటికీ పనులు ప్రారంభంకాకపోవడంపై బిజెపి ఆందోళన వ్యక్తం చేసింది. ఈ మేరకు సోమవారం మిట్ట మధ్యాహ్నం బాలాపూర్, బడంగ్‌పేట్ డివిజన్ల బిజెపి ఇంఛార్జి పోరెడ్డి శ్రీనివాస్‌రెడ్డితో పాటు బడంగ్‌పేట్ సర్కిల్ బిజెపి ఆధ్వర్యంలో సదరు రోడ్డుపై పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మంత్రి చేతుల మీదుగా శంకుస్థాపన జరిగిన రోడ్డు నిర్మాణానికి సంబంధించిన శిలాఫలకాన్ని బిజెపి నాయకులు పాలతో శుద్ధి చేశారు. అనంతరం అక్కడే రహదారిపై ప్ల కార్డులతో బైఠాయించి నినాదాలు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అందెల శ్రీరాములు యాదవ్ మాట్లాడుతూ 2024వ సంవత్సరం నవంబర్ 30న హడావిడిగా శంకుస్థాపన చేసిన పాలకులు నేటికీ రోడ్డు పనులు పూర్తి చేయించకపోవడంతో ప్రజలు ముఖ్యంగా శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు వెళ్లే ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. కాంగ్రెస్, బిఆర్ఎస్ ప్రభుత్వాల పాలనలో అభివృద్ధి కేవలం శిలాఫలకాలకే పరిమితమైందని ఆయన ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే స్పందించి శంకుస్థాపన చేసిన రోడ్డుకు సంబంధించిన పనులను వెంటనే పూర్తి చేయించి చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. బిజెపి ప్రజల పక్షాన నిలబడి రోడ్డు నిర్మాణం జరిగే వరకు పోరాడుతుందని ఆయన స్పష్టం చేశారు. శంకుస్థాపన చేసి మరిచిన కాంగ్రెస్ నేతలకు గుర్తు వచ్చేలా బిజెపి నాయకులు శిలాఫలకానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ బిజెపి కో-ఆపరేటివ్ సెల్ రాష్ట్ర కో-ఆర్డినేటర్ కొలన్ శంకర్‌రెడ్డి, పార్టీ నాయకులు యెల్మేటి దేవేందర్‌రెడ్డి, గుర్రం మల్లారెడ్డి, బడంగ్‌పేట్ కార్పొరేషన్ బిజెపి మాజీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ దడిగ శంకర్, మీర్‌పేట్, బడంగ్‌పేట్ బిజెపి అధ్యక్షులు తులసి ముఖేష్ ముదిరాజ్, రామిడి వీరకర్ణారెడ్డి, పలువురు మాజీ కార్పొరేటర్లు, నాయకులు, మహిళా నాయకురాళ్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రాష్ట్రంలో బిఆర్ఎస్ జెండాను ఎగరవేస్తాం : మాజీ మంత్రి తలసాని

సమావేశంలో ప్రసంగిస్తున్న మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, చిత్రంలో మాజీ హోం మంత్రి మహమూద్ అలీ, మాజీ చైర్మన్ దేవి ప్రసాద్, అజాం అలీ, తీగల అజీత్ రెడ్డి, భుమేష్ తదితరులు.

మలక్ పేట, మే 25, ప్రభాతవార్త: రాష్ట్రంలో బిఆర్ఎస్ జెండాను ఎగురవేస్తామని, కెసిఆర్ మరల ముఖ్యమంత్రి అవుతారని మాజీ మంత్రులు తలసాని శ్రీనివాస్ యాదవ్, మహమూద్ అలీలు ధీమా వ్యక్తం చేశారు. మలక్ పేట్ నియోజకవర్గం అజంపుర డివిజన్‌లోని ఆజాం ఫంక్షన్ హాల్ లో మలక్ పేట, యాఖత్ పూర, చంద్రయనగుట్ట, చార్మినార్, బహదూర్ పురా నియోజకవర్గాల నాయకులు, కార్యకర్తలతో ఎస్ఐఆర్ పై అవగాహన కార్యక్రమం, బిఆర్ఎస్ సభ్యత నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. మలక్ పేట నియోజకవర్గం బిఆర్ఎస్ సభ్యత్వ నమోదు కార్యక్రమం ఇన్చార్జి ఆజాం ఆలీ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ మంత్రిలు తలసాని శ్రీనివాస్ యాదవ్, మహమూద్ అలీ, మాజీ చైర్మన్ దేవి ప్రసాద్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసిన ఘనత కేసీఆర్ కే దక్కుతుందన్నారు. కెసిఆర్ పోరాటంతోనే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం వచ్చిందని తెలిపారు. గతంలో అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమం కోసం ఎంతో కృషి చేసిందని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతోందని ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రాన్ని కెసిఆర్ ఎంతో అభివృద్ధి చేశారని వివరించారు. ఎస్ఐఆర్ కార్యక్రమంలో ప్రతి ఒక్కరు తమ ఓటు ఉందో లేదో పరిశీలించుకోవాలని అదేవిధంగా మ్యాపింగ్ చేయించుకోవాలని సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరిని ఓటర్లుగా నమోదు చేయించాలని కోరారు. ఓటు హక్కు మన హక్కు అని, ఓటర్ లిస్టులో తమ పేర్లు లేని వారు ఓటర్లుగా నమోదు చేయించుకోవాలని పేర్కొన్నారు. బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు బాగా శ్రమించి అధిక సంఖ్యలో బిఆర్ఎస్ సభ్యత నమోదు కార్యక్రమాన్ని చేయించాలని కోరారు. బిఆర్ఎస్ పార్టీని మరింత బలోపేతం చేయడానికి నాయకులు, కార్యకర్తలు శ్రమించాలని కోరారు. రానున్న ఎన్నికలలో రాష్ట్రంలో బిఆర్ఎస్ జండా ఎగరవేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మలక్ పేట నియోజకవర్గం బిఆర్ఎస్ ఇంచార్జ్ అజిత్ రెడ్డి, అలీ మస్కతి, ఇనాయత్ అలీ బాక్రీ, రామ్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు సింగిరెడ్డి స్వర్ణలతా రెడ్డి, సామ స్వప్న, నాయకులు భుమేష్, పుస్తే శ్రీకాంత్, బాబు సుదర్శన్, షహీన్ అఫ్రోజ్, అనిత నాయక్, రాధా, లలిత, రఘునందన్ రెడ్డి, జగన్, హయత్ హుస్సేన్ హబీబ్, శ్రీధర్ రెడ్డి, కామేష్, మారుతి, పగిళ్ల శ్రీనివాస్ రెడ్డి ఫైబర్ టెల్ రాజు గౌరా శశిధర్ పాల్గొన్నారు.

బూత్ లెవెల్ కమిటీలు క్రమశిక్షణతో పని చేయాలి

మల్కాజిగిరి మే25,ప్రభాతవార్త : మల్కాజ్గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు ఆధ్వర్యంలో మల్కాజ్గిరి క్యాంప్ ఆఫీస్‌లో కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో మల్కాజ్గిరి మేడ్చల్ జిల్లా అధ్యక్షులు వజ్రేష్ యాదవ్ మరియు ముఖ్య అతిథులుగా అనిల్ కుమార్ యాదవ్ రాజ్యసభ సభ్యులు మల్కాజ్గిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ సమీర్ కౌశల్ ,టిపీసీసీ వైస్ ప్రెసిడెంట్ పరిశీలకులుగా హాజరు కాగా నియోజకవర్గం ఇన్చార్జ్ లక్ష్మీకాంత్ రెడ్డి మాజీ కార్పొరేటర్లు ప్రేమ్ కుమార్ జితేందర్ సభ్యులు చంద్రశేఖర్ టీపీ సీసీ డెలిగేట్ సభ్యులు టిపిసిసి కార్యదర్శి నిమ్మ అశోక్ రెడ్డి, వెంకటేష్ యాదవ్ శ్రీనివాస్ గౌడ్ శేఖర్ 16 డివిజనుల అధ్యక్షులు కమిటీ సభ్యులు హాజరై చర్చించారు. కార్యక్రమంలో బూత్ లెవెల్ కమిటీలు క్రమశిక్షణ పద్ధతిలో చక్కగా పనిచేయలేనని ఓటర్లను గుర్తించాలని, కాంగ్రెస్ పార్టీ చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు అందిస్తున్న పథకాలను ఇంటింటికి తీసుకెళ్లాలని అందరికీ తెలియపరచాలని మైనంపల్లి హనుమంతరావు తెలియజేశారు. గత ప్రభుత్వాలకు ప్రస్తుతం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి చాలా తేడా ఉన్నదని ప్రజలు గుర్తించే విధంగా తెలియజేశారు.సమావేశం అనంతరం పెట్రోల్ డీజిల్ ధరలు పెంచుతున్న సందర్భంగా కేంద్ర ప్రభుత్వానికి నిరసనగా ఆనంద్ బాగ్ చౌరస్తాలో పెట్రోల్ డీజిల్ పెంచిన ధరలను వెంటనే తగ్గించాలని కేంద్రం దిష్టి బొమ్మను దగ్నం చేసి నిరసన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు సిరిగిరి నర్సింగ్ రావు,లక్ష్మీ కాంత్ రెడ్డి,వర్కింగ్ ప్రెసిడెంట్ బి కే శ్రీనివాస్ ,సతీష్ కుమార్,పిట్టల శ్రీనివాస్,జీవన్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు జీడి సంపత్ గౌడ్, వినోద్ కుమార్ వైనాల ప్రవీణ్,సత్యమూర్తి, యూసుఫ్ భాయ్,ఎస్ ఆర్ ప్రసాద్, బాబు సత్యనారాయణ,సంతోష్ రాందాస్, మోతే సాయి కుమార్,సయ్యద్ మబ్బు,ఫరీద్ భాయ్, ప్రభా,ఆశా, ఇందిర ప్రియదర్శిని,శారద, బాల్ రాజ్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు

ఉస్మాన్‌నగర్‌లో ఇళ్ల మధ్య మురుగు నీరు ఉండడంపై సబితారెడ్డి ఆగ్రహం

ఇళ్ళ మధ్య మురుగు నీరు చేరిన ఉస్మాన్‌నగర్ కాలనీలో పర్యటించి ప్రజలు సమస్యలు ప్రత్యక్షంగా తెలుసుకుంటున్న సబితా ఇంద్రారెడ్డి

సరూర్‌నగర్, మే 25 ప్రభాతవార్త: జల్‌పల్లి సర్కిల్‌లోని ఉస్మాన్‌నగర్‌లో డ్రైనేజీ నీరు ఏకంగా ఇళ్ళల్లోకి చేరుతుంటే అధికారులు ఏమి చర్యలు తీసుకున్నారంటూ మాజీ మంత్రి, స్థానిక మహేశ్వరం ఎమ్మెల్యే పి.సబితా ఇంద్రారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం ఆమె సర్కిల్ పరిధిలోని ప్రాంతాల్లో పాదయాత్రలు చేస్తూ పర్యటించి ప్రజా సమస్యలను పరిశీలించారు. ఈ సందర్భంగా స్థానిక ఉస్మాన్‌నగర్ కాలనీలో అస్తవ్యస్థ డ్రైనేజీ కారణంగా మురుగు నీరు రహదారులపైనే కాకుండా ఇళ్ళల్లోకి ప్రవహిస్తుండడంపై ఆమె తీవ్రంగా స్పందించారు. ప్రజలకు ప్రత్యక్ష నరకాన్ని చూపిస్తున్న ఈ సమస్యను పరిష్కరించడంలో అధికారుల వైఫల్యంపై ఆమె మండిపడ్డారు. ఈ మేరకు అధికారుల బాధ్యతారహిత్యంపై ఆమె తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రజలు డ్రైనేజీ సమస్యలతో ఇబ్బందులు పడుతుంటే చర్యలు లేకపోవడంపై ఆమె అప్పటికప్పుడు ఫోన్‌లో జోనల్ కమీషనర్‌తో మాట్లాడి అసహనం వ్యక్తం చేశారు. ప్రజల ఆరోగ్యాలను ప్రమాదంలో పడేసే ఈ పరిస్థితులను తాను సహించనని ఆమె స్పష్టం చేశారు. యుద్ధప్రాతిపదికన డ్రైనేజీ సమస్యలు పరిష్కరించాలని ఆమె ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమీషనర్ వెంకట్‌రామ్, వివిధ శాఖల అధికారులు, స్థానిక ప్రజలతో పాటు బిఆర్ఎస్, ఎంఐఎం నాయకులు పాల్గొన్నారు.

చిలుకేశ్వరస్వామి ఆలయ నిర్మాణానికి జల్లి మోహన్ విరాళం

ఉప్పల్, మే 25 ప్రభాతవార్త : చిలుకానగర్ డివిజన్ పరిధిలోని శ్రీ హరి హార క్షేత్రం చిలుకేశ్వర స్వామి ఆలయ పునః నిర్మాణానికి బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత జల్లి మోహన్ రూ.21 లక్షల విరాళం ప్రకటించారు. ఈ మేరకు శివాల యంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉప్పల్ ఎమ్మె ల్యే బండారి లక్ష్మారెడ్డి స్ఫూర్తితో ఈ విరాళాన్ని అందిస్తున్నట్లు ఆయన తెలిపారు. చిలుకానగర్ డివిజన్ అభివృద్ధికి ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటానని తెలిపారు. ఇప్పటికే చిలుకానగర్‌లో పోలీస్ ఔట్‌పోస్టింగ్ ఏర్పాటు, మైసమ్మ ఆలయం ముందు కమాన్ నిర్మాణం, బొడ్రాయి స్థాపన వంటి కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. చిలుకానగర్ డివిజన్ ప్రజలకు సేవ చేయడం తన కర్తవ్యంగా ముందుకు సాగు తున్నానని తెలిపారు. ఈ సందర్భంగా ఉప్పల్ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి జల్లి మోహన్ శాలువాతో సత్కరించి అభినందించారు. కార్యక్రమంలో పలువురు ఆలయ కమిటి నేతలు పాల్గొన్నారు.

సబితా ఇంద్రారెడ్డి చొరవతోనే ఎస్ఎన్‌డిపి నాలా పనులు: మాదరి రమేష్

సరూర్‌నగర్, మే 25 ప్రభాతవార్త: మహేశ్వరం ఎమ్మెల్యే, మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి చొరవతోనే జిహెచ్ఎంసి బడంగ్‌పేట్ సర్కిల్‌లోని మీర్‌పేట్ డివిజన్‌లో వరద, డ్రైనేజీ సమస్యల శాశ్వత పరిష్కారం కోసం ఎస్ఎన్‌డిపి నాలా పనులు జరుగుతున్నాయని డివిజన్ బిఆర్ఎస్ నాయకుడు, జిల్లెలగూడ వెంకటేశ్వర స్వామి ఆలయ మాజీ ధర్మకర్త మాదరి రమేష్ అన్నారు. సోమవారం ఎస్ఎన్‌డిపి డివిజనల్ ఇంజనీర్ శ్రవణ్, బడంగ్‌పేట్ సర్కిల్ ఎఇ సౌమ్య, ఇంఛార్జి ఎసిపి కిరణ్‌కుమార్, టిపిఒ దినేష్ తదితరులతో కలిసి డివిజన్‌లో జరుగుతున్న నాలా పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ సబితా ఇంద్రారెడ్డి ఆదేశాల మేరకు వర్షాకాలం ప్రారంభమయ్యే లోగా పనులను వేగవంతం చేసి పూర్తయ్యేలా చూడాలని అధికారులను కోరారు.

పెన్షన్‌దారులు కెవైసి చేయించుకోవాలి

సిబ్బందితో మాట్లాడుతున్న మాజీ కార్పొరేటర్ కొత్తకాపు అరుణ రవీందర్‌రెడ్డి

సైదాబాద్, మే 25 ప్రభాతవార్త: ప్రభుత్వం నుండి వివిధ రకాల పెన్షన్‌లు తీసుకునే వారు తప్పని సరిగా కెవైసి చేయించుకోవాలని సైదాబాద్ డివిజన్ మాజీ కార్పొరేటర్ కొత్తకాపు అరుణ రవీందర్‌రెడ్డి అన్నారు. సైదాబాద్‌లోని మూడుగుళ్ల వద్ద రెవిన్యూ సిబ్బంది చేపట్టిన కెవైసి కార్యక్రమాన్ని పర్యవేక్షించిన అనంతరం ఆమె మాట్లాడుతూ వృద్ధులు, వికలాంగులు, వింతంతువులు తప్పనిసరిగా కెవైసి పూర్తి చేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రమణ్‌సింగ్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

హత్య కేసు నిందితులను కఠినంగా శిక్షించాలి

హయత్ నగర్ కోర్టులో నిరసన తెలుపుతున్న న్యాయవాదులు

హయత్ నగర్, మే 25 ప్రభాతవార్త : న్యాయవాది ఖాజా మోహిజుద్దిన్ హత్యకు నిరసనగా బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో హయత్ నగర్ కోర్టు న్యాయవాదులు విధులను భహిష్కరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు లింగం గౌడ్, రామ్మోహన్ మాట్లాడుతూ... హత్య కేసులో దోషులను కఠినంగా శిక్షించాలన్నారు. ఫాస్ట్ ట్రాక్ కోర్టు ద్వారా విచారణను వేగంగా పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షులు ప్రవీణ్ కుమార్, జాయింట్ సెక్రటరీ ముకేష్ కుమార్, స్పోర్ట్స్, కల్చరల్ సెక్రటరి శివ కుమార్, కార్యవర్గ సభ్యులు సతీష్ రాజు, మాధురి పాల్గొన్నారు.

తెలంగాణ గూడ్స్, ప్యాసింజర్ ట్రాన్స్ పోర్టర్ జెఎసి చైర్మన్‌గా రామ్ కుమార్ రాటి

చైర్మన్ రామ్ కుమార్ రాటి, అధ్యక్షుడు సయ్యద్ నిజాముద్దీన్, వైస్ చైర్మన్ జగన్నాథ్ రెడ్డి తదితరులను అభినందిస్తున్న కమిటీ సభ్యులు

మలక్ పేట, మే 25, ప్రభాతవార్త: తెలంగాణ గూడ్స్, ప్యాసింజర్ ట్రాన్స్ పోర్టర్ జేఏసీ చైర్మన్ గా రామ్ కుమార్ రాటి నియమితులయ్యారు. అదేవిధంగా అధ్యక్షులుగా సయ్యద్ నిజాముద్దీన్, వైస్ చైర్మన్ గా పి. జగన్నాథ్ రెడ్డి, ఖుర్షిద్ అలీ, కన్వీనర్ గా గోపాల్ రెడ్డి, సలహాదారులుగా అజయ్ శర్మ, రామ్ శ్రీనివాసన్, ప్రధాన కార్యదర్శి గా దుర్గాప్రసాద్, ఉపాధ్యక్షులుగా సయ్యద్ ఫయాజ్ అలీ, మహమ్మద్ సలహుద్దీన్, గోవిందరాజు, వివిఎస్ఎన్ మూర్తి, వినీల్ పర్వతనేని, మల్లేశం, శ్రీనివాస్ బాబు, కార్యదర్శిగా షోయబ్ అలీ ఓమ్ రేజ్, సంయుక్త కార్యదర్శిగా అనిల్ కుమార్ పాటిల్, మహమ్మద్ సలీం, సోమయ్య, వెంకటేశ్వరరావు, కోశాధికారిగా గణేష్ యాదవ్, లీగల్ అడ్వైజర్ గా మదన్ మోహన్ రావు, కార్యనిర్వాహక కార్యదర్శిలుగా పివి రెడ్డి, సుధాకర్, మీడియా ఇంచార్జి గా గోవింద నాయక్ లు నియమితులయ్యారు. ఈ సందర్భంగా జేఏసీ చైర్మన్ రామ్ కుమార్ రాటి, అధ్యక్షుడు సయ్యద్ నిజాముద్దీన్, వైస్ చైర్మన్ పి. జగన్నాథ్ రెడ్డిలు మాట్లాడుతూ రాష్ట్రంలో గూడ్స్, ప్యాసింజర్స్ ట్రాన్స్ పోర్టర్ సెక్టర్ అభివృద్ధికి కృషి చేస్తామని పేర్కొన్నారు. సుమారు 11 అసోసియేషన్లు కలిసి గూడ్స్, ప్యాసింజర్ ట్రాన్స్ పోర్టర్ జేఏసీగా ఏర్పడడం జరిగిందని వివరించారు.

అన్ని వర్గాల సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి

ఇంచార్జ్ షేక్ అక్బర్ ను సన్మానించి పుష్పగుచ్చాలను అందజేస్తున్న కాంగ్రెస్ నాయకులు బద్దం సురేందర్ రెడ్డి, బొట్టు శ్రీనివాస్, శ్యామ్ రావు, గోపాల్ తదితరులు

మలక్ పేట, మే 25, ప్రభాతవార్త: కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమం కోసం ఎంతో కృషి చేస్తుందని మలక్ పేట్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ షేక్ అక్బర్ పేర్కొన్నారు. కాంగ్రెస్ నాయకులు బద్దం సురేందర్ రెడ్డి, బొట్టు శ్రీనివాస్, శ్యామ్ రావు, గోపాల్, నర్సింగ్ తదితరులు షేక్ అక్బర్ ను మర్యాదపూర్వక కలిసి పుష్ప గుచ్చాలను అందజేసి శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా షేక్ అక్బర్ మాట్లాడుతూ రానున్న గ్రేటర్ ఎన్నికలలో కాంగ్రెస్ జెండాను ఎగురవేస్తామని ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో రాష్ట్రం అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వేగవంతంగా జన గణన కార్యక్రమం : డిప్యూటీ కమిషనర్ ఇంకేషాఫ్ అలీ

జన గణన కార్యక్రమాన్ని పరిశీలిస్తున్న మలక్ పేట సర్కిల్ డిప్యూటీ కమిషనర్ ఇంకే షాఫ్ అలీ, చిత్రంలో అసిస్టెంట్ కమిషనర్ సంజయ్ సింగ్ తదితరులు

మలక్ పేట, మే 25, ప్రభాతవార్త: మలక్ పేటలో జన గణన కార్యక్రమం వేగవంతంగా కొనసాగుతుందని మలక్ పేట సర్కిల్ డిప్యూటీ కమిషనర్ ఇంకేషాఫ్ అలీ పేర్కొన్నారు. మలక్ పేట సర్కిల్ పరిధిలో కొనసాగుతున్న జన గణన కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జన గణన కార్యక్రమాన్ని త్వరిత గతిన పూర్తి చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమిషనర్ సంజయ్ సింగ్, సూపర్వైజర్లు సిబ్బంది పాల్గొన్నారు.

ఉమెన్స్ థీమ్ పార్క్‌లో ఓపెన్ జిమ్ పనులు త్వరగా చేపట్టాలి : లచ్చిరెడ్డి

ఉమెన్స్ థీమ్ పార్క్‌ను పరిశీలిస్తున్న మాజీ కార్పొరేటర్ లచ్చిరెడ్డి.

వనస్థలిపురం మే25,ప్రభాతవార్త : బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ ఎన్జీవోస్ కాలనీ మరియు సచివాలయం నగర్ ఉమెన్స్ థీమ్ పార్క్ లో నూతన ఓపెన్ జిమ్ మరియు పిల్లల ఆట పరికరాలను ఏర్పాటు చేసే స్థలాన్ని బి.యన్.రెడ్డి నగర్ డివిజన్ తాజా మాజీ కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిమ్ పరికరాలు మరియు పిల్లల ఆటల పరికరాలలో నాణ్యత పాటించాలని. వీలైనంత త్వరగా పని పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత అధికారులకు తెలియజేయడం జరిగింది. కార్యక్రమంలో మహిళ సభ్యురాలు వర్ధిని, వాణి మరియు ఇంజనీరింగ్ వర్క్ ఇన్స్పెక్టర్ రమేష్, ఉన్నారు.

పార్టీ బలోపేతానికి కృషి చేయాలి : ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి

పార్టీలో చేరిన యువకులతో ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి.

వనస్థలిపురం మే25,ప్రభాతవార్త : బి.ఎన్.రెడ్డి నగర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కటికరెడ్డి అరవింద్ రెడ్డి ఆధ్వర్యంలో బి.ఎన్.రెడ్డి డివిజన్‌కు చెందిన పలువురు యువకులు ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా పార్టీలో చేరిన యువకులకు పార్టీ గులాబీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు.పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని, ప్రజా సమస్యల పరిష్కారానికి బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని తెలిపారు.పార్టీలో చేరిన యువకులు ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ,కటికరెడ్డి అరవింద్ రెడ్డి ల నాయకత్వంపై విశ్వాసం వ్యక్తం చేస్తూ పార్టీ అభివృద్ధి కోసం సమిష్టిగా పనిచేస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ సభ్యులు అనిల్ చౌదరి,ఉద్యమకారులు మాధవరం నరసింహారావు, గడ్డం మల్లేష్ గౌడ్,నక్క వెంకటస్వామి, అర్జున్ గౌడ్,మనోజ్ గౌరిశెట్టి,కొంగర మహేష్,కొంగర నరేష్ అలాగే పార్టీలో చేరిక అయిన యువకుల్లో సురేష్ రెడ్డి, కిరణ్ నేత మరియు పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

సిఎం ఓఎస్‌డితో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి బేటి

సిఎం రేవంత్‌రెడ్డి ఓఎస్‌డి వేముల శ్రీనివాసులుకు వినతి పత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తదితరులు

ఉప్పల్, మే 25 ప్రభాతవార్త : తెలంగాణ సిఎం రేవంత్‌రెడ్డి ఓఎస్‌డి వేముల శ్రీనివాసులుతో సోమవారం ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి బేటి అయ్యారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఉప్పల్ నియోజకవర్గంలో సిఎం సహాయనిధితోపాటు, ఎల్ఒసి ఇతర నిధులకు సంబంధించిన పనులపై చర్చించినట్లు తెలిపారు. ఉప్పల్ నియోజకవర్గంలో పేద ప్రజలు అధికంగా ఉంటున్నారని, వారికి తగు చేయూత అందించాలని కోరారు. దీనిపై సిఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకుని వెళుతానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు బిఆర్ఎస్ పార్టీ నేతలు పాల్గొన్నారు.

వెంకటేశ్వరకాలనీ డ్రైనేజీ సమస్య పరిష్కారం : ఎంపీఆర్

వెంకటేశ్వరకాలనీలో డ్రైనేజీ సమస్య పరిశీలిస్తున్న కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ ఎం.పరమేశ్వర్‌రెడ్డి తదితరులు

ఉప్పల్, మే 25 ప్రభాతవార్త : ఉప్పల్ డివిజన్ వేంకటేశ్వరకాలనీలో డ్రైనేజీ సమస్య పరిష్కారం చేసినట్లు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ మందముల పరమేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు సోమవారం పలువురు కాలనీవాసులతో కలిసి కాలనీలో పర్యటించారు. ఈ సందర్భంగా రూ.60లక్షల వ్యయంతో చేపడుతున్న డ్రైనేజీ పనులను పరిశీలించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఉప్పల్ మాస్టర్ చెఫ్ వద్ద గత కొంతకాలంగా అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సమస్యతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. వర్షం వస్తే మురుగునీరు రోడ్లపైకి వచ్చి దుర్వాసన, దోమల బెడద ఉందని, దీంతో కాలనీ వాసులు ఈ సమస్యను తన దృష్టికి తీసుకుని రావడంతో వెంటనే స్పందించి పనులు చేపట్టామని తెలిపారు. జలమండలి అధికారులతో చర్చించి వెంటనే పనులు ప్రారంభించాలని ఆదేశించినట్లు తెలిపారు. పజా సమస్యలు తెలిసిన వెంటనే పరిష్కరించడమే తన బాధ్యత అన్నారు. డ్రైనేజీ పనులు పూర్తయిన వెంటనే సిసి రోడ్డు వేయిస్తామని తెలిపారు. దీనిపై స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో కాలనీ నేతలు కల్లూరి వేణు, నాయపు వెంకటేష్, కిషోర్, డేవిడ్, అయో ధ్య, బిట్ల బాబు, సల్లా ప్రభాకర్ రెడ్డి, కడప నర్సింగ్, ఫరాన్, పవన్, నవీన్, పాపిరెడ్డి,చంద్ర, మంగళ్,సుబ్బారావు,రమేష్ పాల్గొన్నారు.

మాల సంక్షేమ భవన నిర్మాణానికి నిధులు : ఎం.రాజేష్

ఉప్పల్, మే 25 ప్రభాతవార్త : చిలుకానగర్‌లోని మాల సంక్షేమ భవనం అదనపు అంతస్తు నిర్మాణానికి నిధులు కేటాయించేలా చొరవ తీసుకోవాలని చిలుకానగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ములకలపల్లి రాజేష్ ముదిరాజ్ కోరారు. సోమవారం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ మందముల పరమేశ్వ ర్‌రెడ్డిని కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాల సంక్షేమ సంఘం భవన విస్తరణ ఆవశ్యకతను ఆయన వివరించారు.ఈ విషయాన్ని వెంటనే అధికారుల దృష్టికి తీసుకెళ్లి సాధ్యమైనంత త్వరలో భవనం విస్తరణ జరిగేలా చూస్తానని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా ములకలపల్లి రాజేష్ ముదిరాజ్ మాట్లాడుతూ పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభు త్వం కట్టుబడి ఉందని అన్నారు.సిఎం రేవంత్ రెడ్డి పాలనలో చిల్కానగర్ డివిజన్ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు పి.కిష్టయ్య, డేవిడ్, మాల సంక్షేమ సంఘం నాయకులు పాల్గొన్నారు.